జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 4 సంచిక 335 | హైదరాబాద్, సెప్టెంబరు 25 శనివారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

# ఢిల్లీలో కాల్పుల మోత

## లాయర్ దుస్తుల్లో వచ్చి కోర్టు ఆవరణలో కాల్పులు.. నలుగురు మృతి



న్యూఢిల్లీ,సెప్టెంబరు 24, ప్రజాపాలన ప్రతినిధి: ఢిల్లీలో దారుణ సంఘటన చోటుచేసుకుంది. న్యాయస్థానం ఆవరణలో ఓ గ్యాంగ్ లాయర్ దుస్తుల్లో వచ్చి కాల్పులకు పాల్పడటంతో నలుగురు మృతి చెందారు. ఢిల్లీలోని రోహిణి కోర్టు రూమ్ 207లో ఈ ఘటన జరిగింది. రెండు గ్యాంగుల మధ్య వాగ్వాదం ఏర్పడి కాల్పులకు దారి తీసింది. లాయర్ దుస్తుల్లో వచ్చిన సునీల్ గ్యాంగ్ కాల్పులకు పాల్పడింది. ఈ ఘటనలో గ్యాంగ్ స్టర్ జితేంద్ర మృతి చెందాడు.ఓ కేసు విషయంలో గ్యాంగ్ స్టర్ జితేంద్ర కోర్టు రాగా లాయర్ దుస్తులు వచ్చిన కొంతమంది కాల్పులకు తెగబడ్డారు. ప్రత్యర్థి ముఠా కాల్పులకు దిగగానే షూటర్లను కాల్చి చంపిన గోగి గ్యాంగ్. కాగా, ఈ ఘటనలో గ్యాంగ్ స్టర్ జితేంద్రతోపాటు మరో ముగ్గురు మృతి చెందారు. అందరూ చూస్తుండగానే ఇరు గ్యాంగ్‌లు విచ్చల విడిగా కాల్పులు జరుపుకున్నాయి. కొంతకాలంగా సునీల్ గ్యాంగ్-జితేంద్ర గ్యాంగ్‌ల మధ్య ఆధిపత్య పోరు నడుస్తోంది. ఈ క్రమంలోనే జితేంద్ర టార్గెట్ చేసుకున్న సునీల్ గ్యాంగ్.. కోర్టు ఆవరణలోనే కాల్పులకు దిగింది. జితేంద్ర గోగి అలియాస్ దాదా మోస్ట్ వాంటెడ్ క్రిమినల్. 2016లో పోలీస్ కస్టడీ నుంచి జితేంద్ర గోగి పరారీ కాగా, ఆ గ్యాంగ్ స్టర్‌పై రూ. 4 లక్షల రివార్డు ఉంది. కాగా, గోగిపై ఇప్పటికే 12 దోపిడీ, హత్య కేసులున్నాయి. కంట్రోల్ ఆఫ్ ఆర్గనైజ్డ్ క్రైమ్ యాక్ట్ కింద కూడా గోగిపై కేసు నమోదైంది.

## తెలంగాణ శాసనసభ..

# దేశానికే ఆదర్శం

## బీఏసీ సమావేశంలో కేసీఆర్



హైదరాబాద్,సెప్టెంబరు 24, ప్రజాపాలన ప్రతినిధి: కొత్త రాష్ట్రం అయినప్పటికీ నిర్వహణలో తెలంగాణ శాసనసభ ఇప్పటికే దేశానికి ఆదర్శంగా నిలిచింది అని ముఖ్యమంత్రి కేసీఆర్ గుర్తు చేశారు. బీఏసీ సమావేశం సందర్భంగా సీఎం కేసీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ అసెంబ్లీలో కొత్తగా కొన్ని నిబంధనలను, విధివిధానాలను రూపొందించుకొని దేశానికి ఆదర్శంగా నిలవాలి అని సూచించారు. సభలో ప్రవేశపెట్టే బిల్లులపై సభ్యులకు ముందస్తుగా సమాచారం ఇవ్వాలని అధికారులకు సీఎం సూచించారు.ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అసెంబ్లీ వేదికగా ప్రజలకు చేరవేయాలన్నారు. అర్ధవంతమైన, ముఖ్యమైన అంశం అయితే కావలసినంత సమయం కేటాయించాలి అని కేసీఆర్ సూచన చేశారు. విపక్ష సభ్యుల సంఖ్య తక్కువగా ఉన్నప్పటికీ సమయం ఎక్కువగానే కేటాయిస్తున్నాం అని తెలిపారు. ఇక ముందు కూడా ఇదే పద్ధతి కొనసాగుతుంది అని కేసీఆర్ స్పష్టం చేశారు. అసెంబ్లీ వర్షాకాల సమావేశాలను అక్టోబర్ 5వ తేదీ వరకు కొనసాగించాలని బీఏసీలో నిర్ణయించిన విషయం తెలిసిందే.



## ఇంటర్ ఫస్టియర్ ఎగ్జామ్స్.. షెడ్యూల్ విడుదల

హైదరాబాద్,సెప్టెంబరు 24, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణలో అక్టోబర్ 25 నుంచి ఇంటర్ ఫస్టియర్ ఎగ్జామ్స్ నిర్వహించనున్నట్లు ఇంటర్మీడియట్ బోర్డు శుక్రవారం ప్రకటించింది. 2020-21 విద్యాసంవత్సరానికి చెందిన ఫస్టియర్ విద్యార్థులకు (ప్రమోటై ప్రస్తుతం సెకండియర్‌లో ఉన్న విద్యార్థులు) పరీక్షలు నిర్వహించనున్నారు.70 శాతం సిలబస్ నుంచే ఎగ్జామ్స్ నిర్వహించనున్నట్లు ఇంటర్ బోర్డు అధికారులు స్పష్టం చేశారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఎగ్జామ్స్ నిర్వహించనున్నారు. వ్యాక్సిన్ తీసుకున్న సిబ్బందినే విధుల్లోకి తీసుకుంటామన్నారు. (మిగతా 2లో..)

## కమల హారిస్‌కు...

# మోదీ ప్రత్యేక బహుమతులు



వాషింగ్టన్, సెప్టెంబర్ 24, ప్రజాపాలన ప్రతినిధి: అమెరికా ఉపాధ్యక్షురాలు కమల హారిస్‌కు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేక బహుమతులిచ్చారు. ఆమె పూర్వీకులను గుర్తుకు తెచ్చే విధంగా, ఆమె హృదయాన్ని సంతోషంతో నిండిపోయేలా చేసే విధంగా ఈ బహుమతులు ఉన్నాయి. ఆమె తాత గారు పీవీ గోపాలన్‌కు సంబంధించిన పాత నోటిఫికేషన్ల కాపీని వుడెన్ హ్యాండిక్రాఫ్ట్ ఫ్రేమ్‌లో పెట్టి ఆమెకు ఇచ్చారు. పీవీ గోపాలన్ గౌరవప్రదమైన సీనియర్ ప్రభుత్వాధికారి. ఆయన వివిధ పదవులను నిర్వహించారు. ఆయనకు సంబంధించిన నోటిఫికేషన్ల కాపీని కమల హారిస్‌కు మోదీ ఇచ్చారు. దీంతోపాటు గులాబీ మీనాకారి చదరంగం సెట్‌ను కూడా మోదీ ఇచ్చారు. దీనిని అద్భుతమైన హస్తకళా నైపుణ్యంతో తయారు చేశారు. దీనిలోని ప్రకాశవంతమైన రంగులు కాశీ విశిష్టతను తెలియజేస్తాయి. గులాబీ మీనాకారి అనేది అద్భుతమైన వృత్తి. ఇది ప్రపంచంలోనే అత్యంత పురాతన నగరాల్లో ఒకటైన కాశీకి సంబంధించినది. వారణాసి నియోజకవర్గం నుంచి మోదీ లోక్‌సభకు (మిగతా 2లో..)

# సివిల్స్-2020 ఫలితాలు విడుదల




దిల్లీ,సెప్టెంబరు 24, ప్రజాపాలన ప్రతినిధి: అఖిల భారత సర్వీసుల్లో ఉద్యోగుల నియామకం కోసం నిర్వహించిన సివిల్ సర్వీసెస్ పరీక్ష-2020 తుది ఫలితాలు విడుదలయ్యాయి.మొత్తం 761 మందిని ఎంపిక చేసినట్టు యూపీఎస్సీ వెల్లడించింది.వీరిలో 545 మంది పురుషులు, 216 మంది మహిళలు ఉన్నారు. 263 మంది జనరల్, 229 మంది ఓబీసీ, 122 మంది ఎస్సీ, 86 మంది ఈడబ్ల్యూఎస్ కేటగిరీలకు చెందినఅభ్యర్థులు ఎంపికయ్యారు. సివిల్స్‌లోశుభం కుమార్ మొదటి ర్యాంకుతో మెరిశారు. జాగృతి అవస్థి రెండో ర్యాకు, అంకితా జైన్ మూడో ర్యాంకు సాధించారు.

సత్తాచాటిన తెలుగు అభ్యర్థులు

తెలుగు రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులూ తమసత్తా చాటారు. నలుగురు అభ్యర్థులు 100లోపు ర్యాంకులు సాధించారు.తెలుగు అభ్యర్థులుపి.శ్రీజ 20వ ర్యాంకు, (మిగతా 2లో..)



## కామారెడ్డి జిల్లాలో చిరుత సంచారం

కామారెడ్డి జిల్లా, సెప్టెంబర్ 24, ప్రజాపాలన ప్రతినిధి: బీర్కూర్ శివారులో చిరుత పులి సంచారం కలకలం రేపుతోంది. పొంటపొలాల్లో రైతులకు చిరుత పులి కనిపించింది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మూడు రోజుల క్రితం రెండు పులిపిల్లల ఆనవాళు కనిపించడంతో అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు స్థానికులు. అవి పులిపిల్లల పాదముద్రలే అని అధికారులు గుర్తించారు. బోను కూడా ఏర్పాటు చేశారు. అయినా ఫలితం లేకపోవడంతో రైతులు భయపడుతున్నారు.

## పెగాసస్ ద్వారా...

# ఫోన్లు హ్యాక్ చేస్తున్నారు

## మోదీ సర్కార్‌పై దీదీ ఫైర్



కోల్‌కతా, సెప్టెంబర్ 24, ప్రజాపాలన ప్రతినిధి: పెగాసస్ ద్వారా తమ ఫోన్లను హ్యాక్ చేస్తున్నారని పశ్చిమ బెంగాల్ సీఎం, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. బీజేపీ పాలనలో చట్ట నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారని మండిపడ్డారు. (మిగతా 2లో..)




# గుజరాత్ కాంగ్రెస్ ఇన్‌చార్జిగా సచిన్...?



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24, ప్రజాపాలన ప్రతినిధి: రాజస్థాన్ కాంగ్రెస్ నేత సచిన్ పైలట్ శుక్రవారంనాడు రాహుల్ గాంధీని ఆయన నివాసంలో కలుసుకున్నారు. రాహుల్‌తో పాటు ప్రియాంక గాంధీ కూడా సచిన్‌తో సమావేశమయ్యారు. గాంధీలను సచిన్ కలుసుకోవడం వారంలో ఇది రెండోసారి. సుమారు 45 నిమిషాల పాటు సచిన్, గాంధీల మధ్య సమావేశం జరిగింది. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న గుజరాత్‌కు ఇన్‌చార్జిగా పైలట్‌ను నియమించాలనే ఆలోచనలో రాహుల్, ప్రియాంక ఉన్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. రాజస్థాన్‌లో నాయకత్వ మార్పును పైలట్ ఆశిస్తున్నప్పటికీ, ఆ యోచనను ప్రస్తుతానికి వాయిదా వేయాలని రాహుల్, ప్రియాంక భావిస్తున్నట్టు చెబుతున్నారు. కాగా, గుజరాత్‌లో కాంగ్రెస్ ప్రచారానికి 44 ఏళ్ల సచిన్ పైలట్ అంగీకరించారా లేదా అనేది వెంటనే తెలియలేదు. రాజస్థాన్ క్యాబినెట్‌లో తన విధేయులకు చోటు కల్పించాలని పైలట్ పట్టుదలగా ఉన్నారు. గాంధీలతో జరిపిన సమావేశంలో ఈ అంశం చర్చించి ఉండొచ్చని అంటున్నారు. గత ఏడాది జూన్ వరకూ రాజస్థాన్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్న పైలట్ ఆ పదవికి రాజీనామా చేయడంతో పార్టీ అధిష్ఠానం ఆయనను బుజ్జగించింది. పైలట్‌కు పార్టీ అధిష్టానం చేసిన వాగ్దానం ప్రకారం క్యాబినెట్‌లో మార్పులు చేపట్టేందుకు ముఖ్యమంత్రి గెహ్లాట్ మీనమేషాలు లెక్కపెడుతుండటంతో గాంధీలను పైలట్ కలుసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## ప్రజా సంగ్రామ యాత్రలో కేంద్ర మంత్రి రావు సాహెబ్ దాదా రావు దన్వే



బాలాపూర్:సెప్టెంబర్24,ప్రజాపాలన ప్రతినిధి : ప్రజా సంగ్రామ యాత్రలో కేంద్ర మంత్రి శ్రీ రావు సాహెబ్ దాదా రావు దన్వే అతిథిగా పాల్గొన్నారు.రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ చేపట్టిన పాదయాత్ర 28వ రోజూ కొనసాగుతున్న సందర్భంలో శుక్రవారం కేంద్ర రైల్వే, బొగ్గు, మైనింగ్ శాఖామంత్రి శ్రీ రావుసాహెబ్ దాదారావ్ దన్వే పాదయాత్రలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా లింగన్నపేట నుంచి ప్రారంభమైన బండి పాదయాత్రలో.. ముచ్చర్ల చౌరస్తాలో అందెల శ్రీరాములు ఆధ్వర్యంలో కుర్మ, యాదవులు కలిసి కేంద్రమంత్రి దన్వే సంప్రదాయం ప్రకారం గొర్రెపిల్ల, గొంగడితో సత్కరించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పాటిల్, అందెల శ్రీరాములును బండి సంజయ్ ను పరిచయం చేశారు. యాత్ర ప్రారంభం నుంచి వసతి విభాగం సభ్యులుగా పనిచేస్తున్నారని వివరించారు. యాత్ర విజయవంతంగా కొనసాగుతుందన్నారు అందెల.

# 27న జరిగే 'భారత్ బంద్' పాలకులకు హెచ్చరిక కావాలి

**రైతన్నను దివాలా తీయించే చీకటి చట్టాలను రద్దు చేయాల్సిందే**

**ప్రభుత్వరంగాన్ని నిర్వీర్యం చేసే కేంద్రం ప్రభుత్వ దుష్టపన్నాగాలను తిప్పికొడదాం**

**ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి**

**విలేకర్ల సమావేశంలో వామపక్ష, విపక్ష పార్టీల జిల్లా నేతలు**




కొత్తగూడెం సెప్టెంబరు 24, ప్రజాపాలన ప్రతినిధి: ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలు, నల్లచట్టాలను నిరసిస్తూ ఈ నెల 27న జరిగే భారత్ బంద్ పాలకులకు హెచ్చరిక కావాలని వామపక్ష, విపక్ష పార్టీల నేతలు అన్నారు. నూతన వ్యవసాయ సాగు చట్టాలు, విద్యుత్ సంస్కరణల చట్టం, ఇందన ధరలు, గ్యాస్, నిత్యావసర సరుకుల ధరల పెంపు, కార్మిక చట్టాల సవరణను నిరసిస్తూ 27న జరగనున్న భారత్ బంద్ ప్రచారంలో భాగంగా శుక్రవారం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా, సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు లక్కినేని సురేందర్, న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి ఆవునూరి మధు, టిడిపి జిల్లా అధ్యక్షులు కాప కృష్ణమోహన్ మాట్లాడుతూ దేశ ప్రధాన మోడీ కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తున్నారని, ప్రజలకోసం కాకుండా అదాని, అంబానీల వంటి పెట్టుబడిదారులకోసం పనిచేస్తున్నాడని విమర్శించారు. ప్రజాస్వామ్య హక్కులను తుంగలో తొక్కి రాజ్యసభలో ఉన్న మంద బలంతో బిల్లును ఏకపక్షంగా ఆమోదింపచేసుకున్నారన్నారు. దేశాభివృద్ధిలో కీలకంగా ఉన్న వ్యవసాయరంగాన్ని నట్టేట ముంచే చర్యలకు కేంద్రం పాల్పడుతోందని అన్నారు. రైతులను ధనవంతులుగా చేస్తానని చెపుతూనే వారిని కూలీలుగా మార్చే విధంగా బిల్లును తీసుకువచ్చారని విమర్శించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర సరుకులు పేద, మధ్యతరగతి వర్గాల నడ్డి విరుస్తున్నాయని, ధరల నియంత్రణ లేకపోవడం, ధరలు పెంచుకునే అధికారాన్ని సంస్థలకు అప్పగించడంతో వారు ప్రజలపై స్వారీ చేస్తున్నారని విమర్శించారు. ఎన్నో పోరాటాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను యజమానులకు అనుకూలంగా సవరణలు చేస్తూ శ్రమదోపిడిని కేంద్ర ప్రోత్సహిస్తోం దన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను పెట్టుబడిదారి వర్గాలకు కారుచౌకగా అమ్ముకూంటూ దేశ సంపదను కార్పోరేట్ శక్తులకు దోచిపెడుతున్నారని విమర్శించారు. 2005 అటవీ హక్కుల చట్టాన్ని తుంగలో తొక్కి పోడు రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం కన్నీళ్ళు పెట్టిస్తోందని, పోడు రైతులకు ఇచ్చిన హామీని విస్మరించి అనాదిగా సాగుచేసుకుంటున్న పోడు భూములను లాక్కుంటూ నిర్బందాలు ప్రయోగిస్తోందన్నారు. పాలకుల నేరపూరిత విధానాలతో అన్నివర్గాల ప్రజలు విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటున్నారని, ప్రజా ఉద్యమాలతోనే పాలకులకు తగిన రీతిలో బుద్ధి చెప్పేందుకు జరుగుతున్న భారత్ బంద్ లో అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. విలేకర్ల సమావేశంలో సిపిఐ జిల్లా నాయకులు గుత్తుల సత్యనారాయణ, వై.శ్రీనివాసరెడ్డి, నూనావత్ గోవిందు, సిపిఎం జిల్లా నాయకులు మచ్చా వెంకటేశ్వర్లు, గుగులోత్ ధర్మ, లిక్కి బాలరాజు, న్యూడెమోక్రసి నాయకులు ముద్దా బిక్షం, కె.సురేందర్, టిడిపి నాయకులు రమణారావు, మోహనాచారి, నాని, కోటయ్య, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# పెగాసస్ ద్వారా ఫోన్లు హ్యాక్ చేస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి)

భవానీపూర్లో శుక్రవారం జరిగిన ర్యాలీని ఉద్దేశించి దీదీ మాట్లాడారు.బెంగాల్కు సీపీఎం తీవ్ర అన్యాయం చేసినా వారిపై ఎలాంటి విచారణలు, ఈడీ కేసులు లేవని గుర్తుచేశారు. బీజేపీ గూండాగిరీ చేస్తూ దౌర్జన్యాలు సాగిస్తోందని కాషాయపార్టీ నిత్యం అరాచకాలకు పాల్పడుతోందని దుయ్యబట్టారు. బీజేపీ శ్రేణులు వారి ఇండ్లపై వారే బాంబులు వేసుకుంటూ తమపై దాడి జరుగుతోందని గగ్గోలు పెడుతున్నారని ఆరోపించారు. తమ పార్టీ గూండాల పార్టీ కాదని దీదీ స్పష్టం చేశారు.

## ఇంటర్ ఫస్టియర్ ఎగ్జామ్స్.. షెడ్యూల్ విడుదల

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి ఎగ్జామ్ సెంటర్లో ఒకట్రెండు ఐసోలేషన్ సెంటర్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఏఎన్ఎం లేదా స్టాఫ్ నర్సు అందుబాటులో ఉండనున్నారు.అక్టోబర్ 25న సెకండ్ లాంగ్వేజ్, 26న ఇంగ్లీష్, 27న మ్యాథ్స్-1ఏ, బోటనీ, పొలిటికల్ సైన్స్, 28న మ్యాథ్స్-1బీ, జువాలజీ, హిస్టరీ, 29న ఫిజిక్స్, ఎకనామిక్స్, 30న కెమిస్ట్రీ, కామర్స్, నవంబర్ 1న పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, 2న మోడ్రన్ లాంగ్వేజ్, జియోగ్రఫీ పేపర్లకు ఎగ్జామ్స్ నిర్వహించనున్నారు.

## సివిల్స్-2020 ఫలితాలు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

మైత్రేయి నాయుడు 27వ ర్యాంకు, రవికుమార్ 84వ ర్యాంకు, యశ్వంత్ కుమార్రెడ్డి 93వ ర్యాంకు, కె.సౌమిత్ రాజు 355వ ర్యాంకు, తిరుపతి రావు 441, ప్రశాంత్ సూరపాటి 498, ఇ వేగిని 686వ ర్యాంకు, డి. విజయ్ బాబు 682వ ర్యాంకు, కళ్లం శ్రీకాంత్రెడ్డి 747వ ర్యాంకు సాధించారు.

ఈ ఫలితాల్లో తొలి 25మంది జాబితాలో 13 మంది అబ్బాయిలు కాగా.. 12 మంది అమ్మాయిలు మెరిశారు. తొలి ర్యాంకు సాధించిన శుభం కుమార్ ఐఐటీ బాంబేలో సివిల్ ఇంజినీరింగ్లో బీటెక్ చేశారు. రెండో ర్యాంకు సాధించిన జాగృతి అవస్థీ భోపాల్ నిట్లో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగంలో బీటెక్ పూర్తి చేశారు.

# ఉద్యోగుల్లో కొత్త టెన్షన్

నల్గొండ, సెప్టెంబర్ 24, :తెలంగాణ ఆర్టీసీకి మూడే మూడు నెలల గడువు దేనికి సంకేతం? లాభాల్లోకి రాకపోతే ప్రైవేటీకరణ ఖాయమేనా? అదే నిజమైతే కొత్త ఎండీ నియామకం ఎందుకు జరిగినట్టు? అర్థం పరమార్థం ఏదైనా.. కొత్త చైర్మన్ కామెంట్లు ఆర్టీసీ ఉద్యోగుల్లో గుబులు రేపుతున్నాయి. అసలే అప్పుల కుప్పలు.. ఆపై కరోనా పంజా.. ఈ విపత్కర పరిస్థితుల్లో ఆర్టీసీ గండాలు దాటి గట్టెక్కుతుందా అన్నది బిగ్ టాస్క్గా కనిపిస్తోంది.ఫలితంగా, రైట్ రైట్ అంటూ రయ్మంటూ దూసుకెళ్లే తెలంగాణ ఆర్టీసీ బస్సు చక్రానికి బ్రేక్లు పడబోతున్నాయా అన్న ఆందోళన ఉద్యోగుల్లో మొదలైంది. నిజానికి ఆర్టీసీని గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం శతివిధాలా ప్రయత్నిస్తుంది. కానీ పరిస్థితులు అందుకు అనుకూలించడం లేదు. లాభాల మాట దేవుడెరుగు. అప్పులు తీర్చే మార్గం కూడా కనిపించడం లేదు. సమయానికి ఉద్యోగులకు జీతాలివ్వలేని సిట్యువేషన్. ఈ క్రమంలో ప్రభుత్వం టార్గెట్ విధించడంతో ఎన్నో అనుమానాలు, సందేహాలు తెరమీదకు వస్తున్నాయికొత్త చైర్మన్ నియామకం ఇలా జరగ్గానే అలా టార్గెట్ ఫిక్స్ చేసింది ప్రభుత్వం. మూడు నెలల్లో లాభాల పట్టాలని.. లేదంటే ఆ తర్వాత ఏదైనా జరగొచ్చన్న సిగ్నల్స్ పంపించింది. 95శాతం డిపోల్లో వందకు వంద శాతం నష్టం వస్తుందన్నారు చైర్మన్ బాజిరెడ్డి గోవర్దన్ రెడ్డి. ఈ విషయంలో అధికారుల ప్రోత్సాహం ఆదర్శవంతంగా ఉండాలని సూచించారాయన. డీజిల్ రేట్ హైక్ ఆర్టీసీని మరింత నష్టాలపాలు చేసిందన్నారు గోవర్ధన్ రెడ్డి. అయితే ఉద్యోగులే ప్యాసింజర్ల పికప్.. ఏయే రూట్లో లాభాలు వస్తాయన్నది గుర్తించాలన్నారు.సమ్మె తరువాత ఆర్టీసీ మెల్లిమెల్లిగా కొలుకుంటూ వస్తోంది. అయితే కరోనా కారణంగా మళ్లీ నష్టాలబాట పట్టింది. ఏడాదిన్నర కాలంలో 2 వేల 780 కోట్ల రూపాయల నష్టం వచ్చిందని ఉన్నతాధికారులు చెబుతున్నారు. దీంతో ఆర్టీసీ అప్పు ఈ ఏడాది జూన్ నాటికి 6వేల 115 కోట్లు గా తేల్చారు.

## బడంగ్ పేట్ కార్పొరేషన్లో ప్రతి ఒక్కరికి దాహం తీర్చుట



బాలాపూర్:సెప్టెంబర్24,ప్రజాపాలన ప్రతినిది : రాష్ట్ర ప్రభుత్వ అవుటర్ రింగ్ రోడ్డు సమీపంలో ఉన్న మున్సిపాలిటీ, కార్పోరేషన్ లలో మంచినీటి పైపులైన్లు కు 12 కోట్లు కేటాయించారని, అదే విధంగా బడంగ్ పేట్ కార్పొరేషన్ కు 80 కోట్ల వ్యయంతో మంచి నీటి పైప్ లైన్ 215 కిలోమీటర్లు వ్యవధిలో ఏర్పాటు చేయాలని కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో మంచి నీటి పైప్ లైన్ గురించి పెద్ద బావి మల్లారెడ్డి గార్డెన్ లో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్ మాట్లాడుతూ.... బడంగ్ పేట కార్పొరేషన్ ను అభివృద్ధి చేయడంలో పాలకవర్గం కూడలి ప్రతి ఒక్కరూ నిరు పేదలకు అందుబాటులో ఉండి సహాయ సహకారాలతో పాటు మంచినీళ్లు ప్రతి ఇంటికి రావాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు కార్పొరేషన్ కార్పొరేటర్లు తో సహా కోఆప్షన్ సభ్యులు అందరూ కలిసి అభివృద్ధికి సహకరించాలని కోరారు. మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి మాట్లాడుతూ..... రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని కేటీఆర్ ఆదేశానుసారం గా స్థానిక ఎమ్మెల్యే విద్యాశాఖ మంత్రి సబితా రెడ్డి ఆదేశాల మేరకు అవుటర్ రింగ్ రోడ్డు సమీపంలో ఉన్న మున్సిపాలిటీ కార్పొరేషన్ లోన్లు రెండో దశ మిషన్ భగీరథ 1200 కోట్లు కేటాయించారు. అదేవిధంగా బడంగ్ పేట్ కార్పొరేషన్ లో 80 కోట్ల రూపాయల కేటాయించారు. రెండు వందల పదిహేను కిలోమీటర్ల వ్యవధిలో 60 కోట్ల వ్యయంతో మంచి నీటి పైపు లైను, ఏడు ట్యాంకర్లు, మిగతా పైకంతో డిప్యూటీ మేయర్, కార్పొరేషన్ కార్పొరేటర్ల పలు డివిజన్లలోని కాలనీలలో జనాభా పరిగణలోకి తీసుకొనబడునని అన్నారు. కార్పొరేషన్ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్న మన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కి కార్పొరేషన్ ప్రజల తరపున పాలకవర్గ తరపున పాదాభివందనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ అధ్యక్షులు రామిడి రామ్ రెడ్డి, పెద్ద బావి ఆనంద్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ చిగురింత నరసింహారెడ్డి, కార్పొరేషన్ కార్పొరేటర్లు పెద్ద బావి శ్రీనివాస్ రెడ్డి, సూర్ణగంటి అర్జున్, ఏనుగు రామ్ రెడ్డి, పెద్ద బావి సుదర్శన్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు ముత్యాల కృష్ణ, జెనిగా శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## 27 న జరిగే భారత్ బందును జయప్రదం చేయండి: అఖిలపక్ష రాజకీయ పార్టీ ల పిలుపు



బోనకల్ : ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబ24, కేంద్రంరాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఈనెల 27న నిర్వహించనున్న భారత్ బంద్ ను విజయవంతం చేయాలని అఖిలపక్ష నాయకులు కోరారు. శుక్రవారం టీడీపీ కార్యాలయంలో జరిగిన అఖిల పక్ష రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల సంయుక్త సమావేశంలో అఖిలపక్ష పార్టీల నాయకులు మాట్లాడుతూ ఈనెల 27 న జరిగే భారత్ బంద్ ను వర్తక వాణిజ్య వర్గాలు, చిరు వ్యాపారులు ఆటో కార్మికులు, హెూటల్ వ్యాపారులు కార్మిక సంఘాలు అందరూ బంద్ లో స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిన రైతు వ్యతిరేక, కార్మిక వ్యతిరేక, ప్రజా వ్యతిరేక బిల్లులను రద్దు చేయాలని కోరుతూ అఖిల పక్ష రాజకీయ పార్టీలు భారత్ బంద్ కు పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు.అందులో భాగంగా బోనకల్ పట్టణం లోని వ్యాపార వర్గాలు, కార్మికులు, ప్రజలు, ఈ బందులో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో బోనకల్ మండలం సిపిఎం కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ డిసిసి కార్యదర్శి పైడిపల్లి కిషోర్ కుమార్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు,టిడిపి మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు,ఖమ్మం జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు నందమూరి సత్యనారాయణ, రాష్ట్ర గిరిజన సంఘం కార్యదర్శి బానోతు శివల నాయక్, మండల కాంగ్రెస్ యువజన అధ్యక్షుడు బద్రు నాయక్, సిపిఐ సీనియర్ నాయకులు జక్కా నాగభూషణం, సీనియర్ తెలుగుదేశం నాయకులు కొమ్మినేని సైదేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## 15వ, 18వ డివిజన్లో వ్యాక్సినేషన్ సెంటర్ ప్రారంభం



బాలాపూర్:సెప్టెంబర్24,ప్రజాపాలన ప్రతినిధి : కరోనా వ్యాక్సిన్ ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి ని కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నరసింహ రెడ్డి పేర్కొన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ,18వ డివిజన్ లలో ఉచిత కరోనా టీకా కార్యక్రమాన్ని ప్రారంభించిన మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి. అనంతరం ఆమె మాట్లాడుతూ.... కాలనీలలోనే వేస్తున్న కరోనా వ్యాక్సిన్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు. కార్పొరేషన్ లోని ప్రతి ఒక్కరూ వ్యాక్సిన్ తీసుకోవాలనే ఉద్దేశంతో ప్రతి డివిజన్ లో మూడు రోజుల పాటు వాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డి, కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, బండారి మనోహర్, నాయకులు ఎర్ర జైహింద్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ యాదగిరి, కాలనీ వాసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పెరగనున్న కరెంట్ బిల్లులు?

హైదరాబాద్, సెప్టెంబరు 24, ప్రజాపాలన ప్రతినిధి:సామాన్యులపై విద్యుత్ భారం పడనుంది. విద్యుత్? సంస్థలను అప్పుల నుంచి గట్టెక్కించేందుకు టారిఫ్? పెంచాలని తెలంగాణ సర్కార్ ?ఆలోచనలు చేస్తోంది. గతంలో కమర్షియల్? చార్జీలు మాత్రమే పెంచిన ప్రభుత్వం ..తాజాగా గృహావసరాలకు వినియోగించే విద్యుత్? చార్జీలు సైతం పెంచాలని చూస్తోంది. విద్యుత్ సంస్థలు అప్పుల ఊబిలో ఉన్నాయని, గట్టెక్కాలంటే టారిఫ్? పెంచక తప్పదని ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లినా.. గతంలో ససేమిరా అన్నారు. కానీ తాజాగా విద్యుత్? చార్జీలు పెంచడం తప్పదని నిర్ణయం తీసుకున్నారు. అయితే పెంచితే ఎంతమేర పెంచొచ్చనే అంశాలపై కసరత్తులు జరుగుతున్నాయి. ఎంతమేర చార్జీలు పెంచాలనే విషయమై విద్యుత్? అధికారులు నోరు మెదపడం లేదు. టారిఫ్ పెంపుపై అసెంబ్లీ సమావేశాల్లో చర్చించే అవకాశాలున్నాయి. సీఎం కేసీఆర్?నోటివెంట పెంపుదల మాట రావడంతో టారిఫ్ పెంచడం మాత్రం పక్కా అని తెలుస్తోంది.తెలంగాణ ప్రభుత్వం ఆరేళ్లుగా విద్యుత్ చార్జీలను సవరించలేదు. గతేడాది మార్చిలోనే టారిఫ్ పెంచుతామని డిస్కంలకు ప్రభుత్వం హామీ ఇచ్చింది. కాగా కొవిడ్ కారణంగా ఇది వాయిదా పడింది. ప్రస్తుతం విద్యుత్ సంస్థలు గట్టెక్కాలంటే చార్జీలను పెంచాల్సిందేనని అధికారులు పట్టుబడుతున్నారు. దీంతో పెంపు తప్పేలా లేదు. ఇప్పటికే కొవిడ్ తో సతమతమవుతున్న సామాన్యుడికి కరెంట్ ?షాక్? తప్పేలా లేదు. ఎన్పీడీసీఎల్, ఎస్పీడీసీఎల్ విద్యుత్? సంస్థలు ఇప్పటికే రూ.46 వేల కోట్ల అప్పుల్లో ఉన్నాయి. రుణాలు తీసుకుని ఊబి నుంచి బయటపడాలని చూసినా కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అప్పుల్లో ఉన్న సంస్థలకు రుణాలు ఇవ్వొద్దని విద్యుత్? రెగ్యులేటరీ కమిషన్?కు ఆదేశాలిచ్చింది. దీంతో టారిఫ్ పెంపు తప్ప మరే అవకాశం విద్యుత్? సంస్థలకు లేకపోయింది. రాష్ట్ర ప్రభుత్వం సెలూన్లు, లాండ్రీలు, ధోబీ ఘాట్లకు ప్రతినెలా 250 యూనిట్ల ఉచిత విద్యుత్? అందజేస్తోంది. అలాగే వ్యవసాయానికి నిరంతరం కరెంట్ సరఫరా చేస్తోంది. పలు పరిశ్రమలకు రాయితీలు కల్పిస్తోంది. వెరసి ఈ భారమంతా సామాన్యులపై పడుతోంది.రాష్ట్రంలో విద్యుత్ చార్జీలను కేటగిరీల వారీగా విభజించిన విషయం తెలిసిందే. అందులో డొమెస్టిక్, నాన్? డొమెస్టిక్, ఇండస్ట్రీస్, కాటేజ్?ఇండస్ట్రీస్, అగ్రికల్చర్, స్ట్రీట్? లైటింగ్, పీడబ్ల్యూఎస్, జనరల్, టెంపరరీ అనే కేటగిరీలు ఉన్నాయి. ఇప్పుడు చార్జీలు పెంచితే అన్ని కేటగిరీలకు పెంచుతారా? లేక గృహావసరాలకు సంబంధించిన టారిఫ్? మాత్రమే పెంచుతారా అనేది తెలియాల్సి ఉంది. అగ్రికల్చర్? కూడా పెంచితే రైతులపై సైతం భారం పడనుంది. పరిశ్రమలు, వాణిజ్య సంస్థలకూ భారం తప్పేలా లేదు. 2018-19కి సంబంధించి డొమెస్టిక్? కేటగిరీలో యూనిట్ల వారీగా రేట్లు ఫిక్స్? చేశారు. నెలకు 0-50 యూనిట్లకు రూ.1.45 ఉంటే 51-100 యూనిట్లలోపు రూ.2.60గా ఉంది. 101-200 యూనిట్లకు రూ.4.30గా నిర్ణయించారు. ఇదిలా ఉండగా 0-200 యూనిట్లకు రూ.5, 201-300కు రూ.7.20, 301-400కు రూ.8.50, 401-800 యూనిట్లకు రూ.9.00, 800 యూనిట్లకంటే ఎక్కువ విద్యుత్ వినియోగిస్తే రూ.9.50గా టారిఫ్?ఉంది. ఇప్పుడు సర్కార్?తీసుకున్న నిర్ణయంతో ఈ ధరలు భారీగా పెరిగే అవకాశం ఉంది. నాన్? డొమెస్టిక్? పరిధిలో ఈ రేటు రూ.6 నుంచి మొదలై 500 యూనిట్లు దాటితే రూ.10 గా నిర్ణయించింది. అత్యధికంగా అడ్వర్టైజింగ్?హోర్డింగులకు యూనిట్?కు రూ.12 చొప్పున వసూలు చేస్తోంది.డిస్కంలు నష్టాల్లో ఉన్నాయని ధరలు పెంచాల్సి వస్తే గృహావసరాలపై పెంచుతారా లేక గతంలో మాదిరిగా కమర్షియల్? టారిఫ్నే పెంచుతారా? అనే అనుమానం సామాన్యుల్లో రేకెత్తుతోంది. ఒక వేళ గృహావసరాలకు సంబంధించిన కరెంట్? చార్జీలు పెంచితే భారం మోసేదెలా అనే భయాందోళనలో ప్రజలున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో విద్యుత్ చార్జీలు పెంపు ప్రభుత్వానికి సైతం మంచిది కాదని రాజకీయవర్గాల్లో చర్చ సాగుతోంది. కొద్ది రోజుల్లో హుజురాబాద్? ఎన్నికలు, ఈ ఎన్నికలు పూర్తికాగానే అసెంబ్లీ ఎన్నికలు రానున్నాయి. ఇలాంటి సమయంలో సామాన్యుడిపై గుదిబండలా భారం మోపితే ప్రజల్లో వ్యతిరేకత పెరిగే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రభుత్వం కరెంట్ చార్జీలు పెంచి సంస్థలను అప్పుల ఊబి నుంచి గట్టెక్కిస్తుందా? లేక ఈ ఎన్నికల సమయంలో ధరలు పెంచి ప్రజల నుంచి వ్యతిరేకతను మూటకట్టుకుంటుందా? అనేది వేచి చూడాల్సిందే.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



వలిగొండ ప్రజాపాలన ప్రతినిది మండల పరిధిలోని గ్రామంలో గ్రామానికి చెందిన కాట మిల్క్ రాజుకు భువనగిరి శాసనసభ్యులు ఫైళ్ల శేఖర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. సర్పంచ్ తుమ్మల దామోదర్ గ్రామ శాఖ అధ్యక్షులు కాట భాక్ర,బాలశౌరి, బాలస్వామి,తుమ్మల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## 27 న జరిగే జరుగు భారత్ బంద్ ను జయప్రదం చేయండి



వలిగొండ ప్రజాపాలన ప్రతినిదిదేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం,రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకిస్తూ ఈనెల 27 న జరుగు భారత్ బంద్ ను జయప్రదం చేయాలని వలిగొండ పట్టణ ప్రజలు వ్యాపారస్తులు,వాణిజ్య సంస్థలు సహకరించాలని సిపిఎం మండల కార్యదర్శి మద్దెల రాజయ్య,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి సీపీఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య లు కోరారు.స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన అఖిల పక్ష సమావేశంకు సిపిఎం మండల కార్యదర్శి మద్దెల రాజయ్య అధ్యక్షతన వహించారు. 26 వ తేదీన మండల కేంద్రంలో బంద్ విజయవంతం చేయాలని కోరుతూ బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ నూతి రమేష్, కాంగ్రెస్ జిల్లా నాయకులు బొల్ల శ్రీనివాస్,సీపీఐ జిల్లా నాయకులు యలగందుల అంజయ్య,సిపిఎం జిల్లా కమిటి సభ్యులు సిర్పంగి స్వామి,సిపిఎం మండల నాయకులు కల్కురి రామచందర్,కొండే కిష్టయ్య,సీపీఐ నాయకులు బాలగొని సత్యనారాయణ,కాంగ్రెస్,పట్టణ నాయకులు కాసుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిది చెక్కు అందజేత



వలిగొండ ప్రజాపాలన ప్రతినిది : మండల పరిధిలోని అరూర్ గ్రామానికి చెందిన జినుకల వరమ్మ భర్త సాలయ్య ఇటీవల అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందగా ఆస్పత్రి ఖర్చులు నిమిత్తం జిల్లా పరిషత్ చైర్మన్ ఎల్మినేటి సందీప్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 20 వేల ఐదు వందల రూపాయలు మంజూరైన చెక్కును జెడ్పిటిసి వాకిటి పద్మ అనంత రెడ్డి శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జినుకల దానయ్య పిఎసిఎస్ డైరెక్టర్ ఆవుల స్వామి నాయకులు ఆవుల నర్సింహా,సు%శీ%కిషాల పరమేశ్,ఆవుల బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# కరోనా కట్టడికి ప్రజల సహకారం అవసరం



బాలాపూర్, సెప్టెంబరు 24, ప్రజాపాలన ప్రతినిధి: యావత్ ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న కరోనా మహమ్మారి వైరస్ కట్టడి చేయుటకు ప్రజల సహకారం ఎంతో అవసరమని కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్ పేర్కొన్నారు. బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 29 వ డివిజన్ కార్పొరేటర్ సూర్ణగంటి అర్జున్ తో పాటు బాలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, మారి స్వచ్ఛంద సంస్థ సిబ్బంది ఆధ్వర్యంలో కరోనా టీకా సెంటర్ ను కార్పొరేషన్ డిప్యూటీ మేయర్, మాజీ వైస్ చైర్మన్ చిగురింత నరసింహారెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ...యావత్ ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా ను కట్టడి చేయాలంటే ప్రజల సహకారం ఎంతో అవసరమని, టీకా వేయించుకోవడం వల్ల మనోధైర్యంతో భరోసా కలిగి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమం లో కార్పొరేషన్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి, బాలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రీనివాస్, సి హెచ్ ఓ నర్సింగరావు, ఆరోగ్య కేంద్ర సిబ్బంది, కాలనీ ప్రతినిధులు బొట్టు వెంకటేష్, కర్ణకోట నరేష్, గోపాల్ రెడ్డి, సాయిబాబా గౌడ్, శర్మ, స్వామి రెడ్డి, మాధవి, అనిత, యాదయ్య, మారి స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ సాంబశివ, శివానిరెడ్డి, నగర దీపికలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధి కి చేతన ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం...



పాలేరు సెప్టెంబర్ 24 ప్రజా పాలన ప్రతినిధి : విద్యాభివృద్ధి కి చేతన పౌండేషన్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని మండల విద్యాశాఖాధికారి బీ.రామచారి అన్నారు. నేలకొండపల్లి మండల కేంద్రంలోని సింగారెడ్డిపాలెం ఎన్ఎస్పీ కాలనీ పాఠశాల లో శుక్రవారం చేతన ఫౌండేషన్, ఎన్ఆర్ఎస్ఐ సిరి-నాగరాజు దంపతుల కుమారుడు నిహార్ పుట్టిన రోజు సందర్భంగా వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు దుస్తులు, పాదరక్షలు ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ పాఠశాల అభ్యున్నతి కి చేతన ఫౌండేషన్ సేవలు అభినందనీయం అన్నారు. కార్పోరేట్ స్థాయిలో సౌకర్యాలు కల్పించే విధంగా ఫౌండేషన్ ప్రతినిధులు ముందుకు రావాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాల నుంచి విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాల్లో కరోనా నిబంధనలు పాటించాలని సూచించారు. ఉపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చేతన ఫౌండేషన్ సభ్యులు సురేష్, సీఆర్పీ షేక్ మీరా, పాఠశాల ప్రధానో పాధ్యాయడు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ వీరబాబు సేవలు శభాష్ అంటున్న మండల ప్రజలు





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా .జూలూరుపాడు, సెప్టెంబర్ 24 , ప్రజా పాలన ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రభుత్వ వైద్య సేవలు ప్రతి పల్లె పల్లెకు వైద్యం అందించాలని ముఖ్యమంత్రి కన్నకలలు జూలూరుపాడు మండల ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ వీరబాబు నిత్యం తమ సేవలు అందిస్తూ ప్రజలు మనలను పొందుతున్నారు ,మండలంలో ప్రతి గ్రామంలో తమ సిబ్బందితో ప్రతి ఇంటి ఇంటికీ తిరుగుతూ కరోనా వ్యాక్సిన్ పై అపోహలు వద్దు అని చెబుతూ కరొన మహమ్మారి వైరస్ ను ఈ మండలం, జిల్లా ,రాష్ట్ర నలుమూలల నుండి తరిమి కొట్టాలి మండల ప్రజలను చైతన్య పరుస్తూ గ్రామాలలో హెల్త్ క్యాంపులు నిర్వహిస్తూ సీజనల్ వ్యాధులపై గ్రామ స్థాయి నుండి మండల స్థాయి వరకు ప్రజలను చైతన్య పరుస్తూ, ప్రవేట్ దవాఖానకు దీటుగా ఆధునిక టెక్నాలజీతో ప్రభుత్వ దవాఖానాల్లో ఉన్నాయి అని జలుబు, దగ్గు ,జ్వరం ,డెంగ్యూ, మలేరియా ,సీజనల్ వ్యాధులపై మెగా హెల్త్ క్యాంపులు నిర్వహించి మండల ప్రజలు ఎవరో కూడా సీజనల్ వ్యాధులకు గురికాకుండా ఉండేందుకు ముందస్తుగా తమ సిబ్బందితో అవగాహన కార్యక్రమాలు చేపట్టి ,మండలంలో కరొన వ్యాక్సినేషన్ 100% మండల ప్రజలకు అందించటంలో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ వీరబాబు సేవలు శభాష్ అంటున్న మండల ప్రజలు.

## దొరికిన బంగారం వృద్ధురాలికి అప్పగింత

### యువకుడిని అభినందించిన రూరల్ ఎస్ఐ




జగిత్యాల, సెప్టెంబర్, 24 (ప్రజాపాలన ప్రతినిధి): ఓ వృద్ధురాలు పోగొట్టుకున్న బంగారంను దొరకిన యువకుడు పోలీసులకు సమాచారం అందించి వారి సమక్షంలోనే వృద్ధురాలికి అందజేసినారు. రూరల్ ఎస్ఐ చిరంజీవి తిరుపతి కుటుంబ సభ్యుల ఔదర్యాన్ని అభినందించారు. జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెరకపల్లి గ్రామానికి చెందిన కందుల లింగవ్వ అనే వృద్ధురాలు రు.30 వేలు విలువ చేసే బంగారాన్ని తన బొడ్ల సంచి లో నుంచి రాత్రి పడిపోగా ఆ బంగారం ఉన్న పాకెట్ అదే గ్రామానికి చెందిన బాలే వనిత అనే మహిళకు దొరకడంతో విషయాన్ని తన భర్త బాలే తిరుపతికి తెలపడంతో దొరికిన బంగారాన్ని ఎస్ఐ చిరంజీవికి అందజేశారు. తెల్లవారి లింగవ్వ ను పిలిచి పోలీసుల సమక్షంలో బంగారాన్ని అందజేశారు.

## 26న చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

### వికారాబాద్ జిల్లా రజక సంఘం అధ్యక్షుడు పెద్దలాల్ రాములు



వికారాబాద్ బ్యూరో 24 సెప్టెంబర్ ప్రజాపాలన : స్వాతంత్ర్య సమర యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ 126వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా రజక సంఘం అధ్యక్షుడు పెద్దలాల్ రాములు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చాకలి సామాజిక వర్గం సభ్యులు ప్రత్యేక చొరవ తీసుకొని జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి గ్రామం మండలం నియోజక వర్గాలలో వీరనారి చాకలి ఐలమ్మ జీవిత విశేష ఘట్టాలను వివరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 26 ఆదివారం ఉదయం 10 గంటలకు జయంతి వేడుకలను నిర్వహించాలని సూచించారు.

## మీనెపల్లి అంగన్వాడి టీచర్ పోస్టుకు నోటిఫికేషన్ ఇవ్వాలి: మీనెపల్లి గ్రామ ప్రజలు



వికారాబాద్ బ్యూరో 24 సెప్టెంబర్ ప్రజాపాలన : నవాబ్ పేట మండల పరిధిలోని మీనెపల్లి గ్రామంలో రెండు అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయని మీనెపల్లి గ్రామ ప్రజలు అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో ఐసిడిఎస్ కార్యాలయంలోని అధికారి లలితకుమారికి వినతి పత్రం అందజేశారు. రెండు కేంద్రాలలోని ఒక కేంద్రంలో అంంగన్వాడి టీచర్ చనిపోవడంతో ఖాళీ ఏర్పడిందని అన్నారు. ఖాళీ పోస్టుకు నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# ఈ నెల 27న జరిగే భారత్ బంద్ ను జయప్రదం చేయండి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు, సెప్టెంబరు 24, ప్రజాపాలన ప్రతినిధి:మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన 3 వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలని, నూతన విద్యుత్తు బిల్లు రద్దు చేయాలని, రైతాంగ సమస్యలు పరిష్కరించాలని సంయుక్త కిసాన్ మోర్చా ఈ నెల 27న బందుకు పిలుపునిచ్చింది. ఈ పిలుపులో భాగంగా అఖిల భారత రైతు పోరాట సమన్వయ కమిటీ ఏ ఐ కె ఎస్ సి సి) ఈ బంద్ కు సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ అన్ని ప్రజాసంఘాలు కలిసి కొన్ని అదనపు డిమాండ్లు చేర్చి దేశవ్యాప్త బంద్ కు పిలుపునిచ్చింది. ఈనెల 27న జరుగు భారత్ బంద్ ను జయప్రదం చేయాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి ఏదులాపురం గోపాలరావు కోరారు. మండల కేంద్రంలో జరిగిన సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల సమావేశం లో గోపాలరావు మాట్లాడుతూ వ్యవసాయ రంగం, ఆహార సరఫరా, ప్రజల ఆర్థిక వ్యవస్థ, జీవనాధారాలనూ, ప్రభుత్వ రంగ సంస్థలనూ, కార్పొరేట్, బహుళజాతి కంపెనీలకు" అప్పగించే మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈ నెల 27న జరిగే "భారత్ బంద్"ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నూతన వ్యవసాయ చట్ట సవరణ ను వ్యతిరేకిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన రైతాంగ వ్యతిరేక మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలని పది నెలలుగా ఢిల్లీ సరిహద్దుల్లో రైతుల ఆందోళన కొనసాగుతోంది. భారత రైతాంగం చేస్తున్న ఆందోళనకు సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పూర్తి మద్దతు తెలియజేస్తుంది. రైతాంగ సమస్యలు పరిష్కారమయ్యే వరకూ ఆందోళన లో భాగస్వాములమవుతాం అని అన్నారు. ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, రైతులు, రైతుకూలీలు, మేధావులు, కార్మికులు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొని 27న జరిగే భారత్ బంద్ ను జయప్రదం చేయండి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల నాయకులు రాయల సిద్దూ,గలిగ వెంకటేశ్వర్లు,ఏదులాపురం నాగులమీరా, రమేష్,గోపి, నరసింహారావు, జమలయ్య తదితరులు పాల్గొన్నారు.

# 27న బంద్ కు అఖిలపక్ష నేతల ముందస్తు సమావేశం



నెల్లికుదురు, సెప్టెంబరు 24, ప్రజాపాలన ప్రతినిధి: ఈనెల27న కేంద్ర,రాష్ట్ర ప్రజావ్యతిరేక విధానాలకు నిరసిస్తూ అఖిల పక్షం చేపట్టిన భారత్ బంద్ కు ప్రజలు,ప్రజాస్వామిక వాదులు,వ్యాపార,వాణిజ్య సంస్థలుసహకరించాలని అఖిలపక్ష పార్టీల నాయకులు విజ్ఞప్తి చేశారు.శుక్రవారం మండలకేంద్రంలో వివేకానంద జూనియర్ కాలేజీ లో కాంగ్రెస్ మండల అధ్యక్షులు బైరుఅశోక్ గౌడ్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశంనిర్వహించగాకాంగ్రెస్, సీపీఐ,సిపిఎం,టిడిపి,న్యూడెమోక్రసీ,సిఐటియుూ,కాంగ్రెస్ ఎస్సి సెల్ నాయకులు హాజరై మాట్లాడుతూ...కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు ప్రజాసంక్షేమాన్ని గాలికి వదిలారని మండిపడ్డారు.సాగుచట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.వాళ్ళిద్దరూ వాళ్ళకు ఇద్దరు అన్నట్లుగా కేంద్రంలోమోడీ,అమిషాలకు అబాని,అదనీలు కార్పొరేట్ వ్యవస్థను పెంచి పోషిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కుటుంబపాలన చేస్తూ పేదల నడ్డి విరుస్తున్నారనివిమర్శించారు.ఈ కార్యక్రమంలోమాజీజడ్పీటీసీహెచ్. వెంకటేశ్వర్లు,ఎంపిటిసిల సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి పెరుమాండ్లగుట్టయ్య గౌడ్,మాజీవైస్ఎంపీపీగుగులోత్ శంకర్ నాయక్,ఎస్సిసెల్ మండలఅధ్యక్షులు తూళ్ళప్రణయ్,సీపీఐమండల కార్యదర్శి వరిపల్లివెంకన్న, సిపిఎంకార్యదర్శి పెరుమాండ్లతిలక్ బాబు,సిఐటియూ మండల కార్యదర్శిపెరుమాండ్లబాబూగౌడ్, టిడిపి మండల అధ్యక్షులు భూక్యసోమన్న, టిడిపి దళిత విభాగం రాష్ట్ర నాయకులుకడారిఐలయ్య, న్యూ డెమోక్రసీ నాయకులు ఆలకుంట్లసాయిలు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
——డా. బి.ఆర్ అంబేడ్కర్



BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని
చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను
మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
——డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 25, సెప్టెంబరు 2021

# వ్యాక్సినేషన్ అసమానతల నుండి ప్రపంచాన్ని కాపాడుకోవాలి

గ్లోబలీకరించబడిన ప్రపంచంలో వ్యాక్సినేషన్ విషయంపై మొత్తం ప్రపంచాన్ని యూనిట్‌గా తీసుకుని ఆలోచించాలే గాని ఏ ఒక్క దేశం, లేక రాష్ట్రం పరిధిలో ఆలోచించకూడదు. కానీ పశ్చిమ దేశాలు సరిగ్గా దానికి వ్యతిరేక దిశలో, చాలా సంకుచితంగా ఆలోచిస్తున్నాయి, నిర్ణయాలు చేస్తున్నాయి. గనుకనే వ్యాక్సినేషన్ విషయంలో ప్రపంచం నేటికీ నత్త నడక నడుస్తోంది. తెల్లవారితే స్వేచ్ఛ గురించీ, మానవ హక్కుల గురించి ఇల్లెక్కి ప్రచారం చేసే పశ్చిమ దేశాల కాపట్యాన్ని కరోనా వ్యాక్సినేషన్ పూర్తిగా ఎండగడుతోంది. ప్రపంచంలో నేడు అభివృద్ధి చెందిన టెక్నాలజీని, అందుబాటులో ఉన్న నిధులను కరోనా కట్టడికి స్వేచ్ఛగా ఉపయోగించి ఉంటే ఈ సరికే ప్రపంచంలోని ప్రజలందరికీ పూర్తిగా కోవిడ్ వ్యాక్సినేషన్ జరిగి ఉండేది. వ్యాక్సిన్‌లను అధిగమించే కొత్త వేరియంట్లు పుట్టుకొస్తాయన్న భయం ఉండేది కాదు. ప్రపంచ ఆర్థిక కార్యకలాపాలు గాడిన పడేవి. కానీ పేటెంట్ హక్కుల ద్వారా కోవిడ్ వ్యాక్సిన్ టెక్నాలజీని తమ వద్ద బందీగా ఉంచుకున్న పశ్చిమ దేశాల బహుళజాతి సంస్థలు టెక్నాలజీని పేద, మధ్య ఆదాయ దేశాలకు అందకుండా అడ్డుకున్నాయి. వ్యాక్సిన్‌లు తయారు చేసే సంస్థల నుండి సేకరించి పేద దేశాలకు అందించడానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏర్పాటు చేసిన 'కోవాక్స్' పథకానికి సరిపడా నిధులివ్వకుండా బిగపట్టాయి. చివరికి ఉత్పత్తి అయిన వ్యాక్సిన్ డోస్‌లను కూడా డబ్బుతో పెద్ద ఎత్తున కొనుగోలు చేసి పేద దేశాలకు అందకుండా చేశాయి. తమ దేశాల్లో పౌరులకు వ్యాక్సిన్ డోస్‌లు వేయగా మిగిలిపోయిన డోస్‌లు వ్యర్థమవుతున్నాయి గానీ పేద దేశాలకు మాత్రం అందడంలేదు. ఫలితంగా నేడు ప్రపంచ వ్యాపితంగా కోవిడ్ వ్యాక్సినేషన్‌లో ధనిక దేశాలకూ, పేద దేశాలకూ మధ్య తీవ్రమైన అంతరాలు ఏర్పడ్డాయి. సెప్టెంబర్ 20 వరకు ప్రపపంచ వ్యాపితంగా 594 కోట్ల డోస్‌ల కోవిడ్ వ్యాక్సిన్‌లు వేశారు. ప్రపంచ జనాభా 2021 సెప్టెంబర్ నాటికి 790 కోట్లు. అంటే ప్రపంచం లోని ప్రతి 100 మంది జనాభాకూ 77 మందికి ఒక్క డోస్ వ్యాక్సిన్ వేశారన్న మాట. కానీ జాన్సన్ అండ్ జాన్సన్ వంటి చాలా కొద్ది వ్యాక్సిన్‌లు మినహా మిగిలినవి ఒక్క డోస్ వేస్తే పూర్తి వ్యాధి నిరోధకత రాదు. అందువల్ల పూర్తి వ్యాధి నిరోధకత రావాలంటే ప్రపంచంలోని పెద్దలు, పిల్లలు అందరికీ కలిపి 90 శాతం మందికి రెండు డోస్‌లు వేయాలి. అంటే ప్రతి 100 మంది ప్రజలకు 180 డోస్‌లు వేసిన దేశం పూర్తిగా వ్యాధి నిరోధకత సాధించినట్లు లెక్క. ఒక్క దేశంలో పూర్తి వ్యాధి నిరోధకత వస్తే సరిపోదు. ప్రపంచమంతా రావాలి. ఎందుకంటే ఏ ఒక్క దేశంలో పూర్తి వ్యాధి నిరోధకత రాకపోయినా ఆ దేశంలో ప్రబలిన కోవిడ్ వైరస్‌లో ప్రస్తుత వ్యాక్సిన్‌లకు లొంగని కొత్త వేరియంట్లు పుట్టుకొచ్చే ప్రమాదం ఉంది. ఈ కొత్త వేరియంట్లు తిరిగి ప్రపంచమంతటా వ్యాపిస్తే మళ్లీ వాటి వ్యాప్తిని నిరోధించడానికి కొత్త వ్యాక్సిన్‌లు తయారు చేయాలి. మళ్లీ ప్రపంచ ప్రజలందరికీ వాటిని వేయాలి. అంటే మళ్లీ కొత్త చక్రం ప్రారంభమవుతుందన్న మాట. ఈ రెండేళ్లలో కోవిడ్–19 ఆర్థిక, ఆరోగ్య, సామాజిక రంగాల్లో సృష్టించిన బీభత్సాన్ని గమనిస్తే ప్రపంచమంతటా పూర్తి వ్యాక్సినేషన్ త్వరగా పూర్తి చేయకపోతే వచ్చే ప్రమాదం ఏమిటో మనకు తెలుస్తుంది. రెండు డోస్‌లు వేసినా కూడా మాసాలు గడిచే కొద్దీ ప్రజల్లో రోగనిరోధక శక్తి క్రమంగా తగ్గిపోతుందని నిపుణులు చెబుతున్నారు. అందువల్ల రెండు డోస్‌లు వేసేవారికి కూడా త్వరలో బూస్టర్ డోస్ వేయాల్సి రావచ్చునని అంటున్నారు. ఇప్పటికే టర్కీ, ఇజ్రాయిల్ వంటి దేశాలు తమ పౌరులకు బూస్టర్ డోస్‌లు కూడా వేయడం ప్రారంభించాయి. ఇదంతా పరిశీలించినప్పుడు మనకేం అర్ధమవుతుంది? గ్లోబలీకరించబడిన ప్రపంచంలో వ్యాక్సినేషన్ విషయంపై మొత్తం ప్రపంచాన్ని యూనిట్‌గా తీసుకుని ఆలోచించాలే గాని ఏ ఒక్క దేశం, లేక రాష్ట్రం పరిధిలో ఆలోచించకూడదు. కానీ పశ్చిమ దేశాలు సరిగ్గా దానికి వ్యతిరేక దిశలో, చాలా సంకుచితంగా ఆలోచిస్తున్నాయి, నిర్ణయాలు చేస్తున్నాయి. గనుకనే వ్యాక్సినేషన్ విషయంలో ప్రపంచం నేటికీ నత్త నడక నడుస్తోంది. మొత్తం ప్రపంచ జనాభాలో 30.6 శాతం మందికి మాత్రమే నేటికి పూర్తిగా కోవిడ్ వ్యాక్సిన్ వేయడం జరిగింది. ధనిక దేశాలు ఇతర వ్యాక్సిన్ సంస్థల నుండి వ్యాక్సిన్‌ను కొనేసి నిల్వ పెట్టుకుని తమ దేశ పౌరులకు మాత్రమే ఉపయోగించడం వల్ల అవి వ్యాక్సినేషన్‌లో ఇతర దేశాల కన్నా ముందున్నాయి. అమెరికా 54.4 శాతం పౌరులకు పూర్తిగా (రెండు డోస్‌లు) వ్యాక్సిన్ వేయగా, బ్రిటన్ 66.4 శాతం, ఫ్రాన్స్ 63.7, జర్మనీ 62.4, జపాన్ 52.4, కెనడా 68.8, ఇటలీ 64.6 శాతం చొప్పున పూర్తి వ్యాక్సినేషన్ చేశాయి. ఇవన్నీ జి7 దేశాలు. ఐరోపా లోని మిగిలిన ధనిక దేశాలు కూడా చాలా వరకు 50 శాతం పైగా పౌరులకు పూర్తి వ్యాక్సినేషన్ చేశాయి. వీటితో పోలిస్తే ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికా ఖండాల్లోని పేద దేశా పరిస్థితి మరీ ముఖ్యంగా ఆఫ్రికా లోని అనేక దేశాల పరిస్థితి చాలా దారుణంగా ఉంది. ఉదాహరణకు నైజీరియాలో ఇప్పటి వరకు 0.82 శాతం మంది పౌరులకు మాత్రమే పూర్తి వ్యాక్సినేషన్ జరిగింది. అంగోలాలో 3.1 శాతం, మొజాంబిక్‌లో 2.5, ఉగాండాలో 0.91, ఘనాలో 1.3, సూడాన్‌లో 0.8 శాతం పౌరులకు వ్యాక్సిన్ వేశారు. సెప్టెంబర్ నాటికి మొత్తం ఆఫ్రికాలోని 54 దేశాల్లో 10 శాతం ప్రజలకు పూర్తి వ్యాక్సిన్ వేయాలని లక్ష్యంగా పెట్టుకోగా 42 దేశాలు లక్ష్యానికి బారెడు దూరంలోనే ఉండిపోయాయి. మొత్తంగా చూసినప్పుడు ఆఫ్రికాలో సగటున 3 శాతం మందికి మాత్రమే రెండు డోస్‌ల వ్యాక్సిన్ ఇచ్చారు. ఇందులో కూడా తీవ్రమైన వ్యత్యాసాలున్నాయి. యూరప్‌కు దగ్గరగా ఉన్న ఉత్తరాఫ్రికా దేశాలు బాగా ముందున్నాయి. మధ్య, పశ్చిమ ఆఫ్రికా దేశాల్లో ఒక్క శాతం కన్నా తక్కువ మందికి పూర్తి వ్యాక్సిన్ వేసిన దేశాలు అత్యధికం ఉన్నాయి. భారత దేశంలో మోడీ ప్రభుత్వం వ్యాక్సిన్ విధానంలో చూపించిన నిర్లక్ష్యం, అస్తవ్యస్త నిర్ణయాల వల్ల ప్రపంచ వ్యాక్సిన్ ఉత్పత్తి కేంద్రమైన మన దేశం ప్రజలందరికీ వ్యాక్సిన్ వేయడంలో బాగా వెనుకబడిపోయింది. డిసెంబర్ నాటికి దేశంలో 80 శాతం మంది ప్రజలకు పూర్తి వ్యాక్సిన్ వేయాలన్న లక్ష్యానికి మనం ఇంకా చాలా దూరంలోనే ఉండిపోయాం. దేశంలో ఇప్పటి వరకు 80.5 కోట్ల డోస్‌ల వ్యాక్సిన్ వేశారు. మన దేశ జనాభా 136 కోట్లు. 56 శాతం మందికి ఒక్క డోస్ వ్యాక్సిన్ వేశారు. కానీ పూర్తి వ్యాక్సిన్ (రెండు డోస్‌లు) వేసింది మాత్రం 13.3 శాతం మందికే. పిల్లలతో సహా దేశంలోని 90 శాతం మందికి వ్యాక్సిన్ వేయాలంటే ఇంకా సుమారు 160 కోట్ల డోస్‌లు వేయాలి. అంటే ఇప్పటి వరకు పూర్తయింది మూడింట ఒక వంతు మాత్రమే. ప్రజలను మోసగించడం కోసం ప్రతి రోజూ మోడీ ప్రభుత్వం వేయాల్సిన డోస్‌లు గురించి చెప్పకుండా వేసిన డోస్‌ల గురించి, ఇతర దేశాలతో పోల్చి చెబుతోంది. కానీ కరోనా ప్రమాదం వ్యాక్సిన్ వేసిన వారితో కాదు వేయనివారితో వస్తుంది. అందువల్ల కరోనా మహమ్మారిని అరికట్టాలన్నా, కొత్త వేరియంట్లు పుట్టుకొచ్చి సరికొత్త ప్రమాదం రాకుండా ఉండాలన్నా మాటల గారడీలు చేయడం కన్నా దేశం లోని 90 శాతం ప్రజలకు అతి త్వరగా వ్యాక్సిన్‌లు వేయడం ముఖ్యం. పశ్చిమ దేశాలు ఒక వైపు వ్యాక్సిన్‌లను పెద్దఎత్తున కొనేసి తమ దేశ పౌరుల కోసం నిల్వ పెట్టుకుంటున్న సమయంలో ఇతర దేశాలకు పెద్ద ఎత్తున వ్యాక్సిన్ సరఫరా చేయడానికి భారత్ ముందుకొచ్చింది. మన ఇరుగు పొరుగు దేశాలతోబాటు అనేక దేశాలకు సరఫరా చేస్తామని అడ్వాన్సులు కూడా పుచ్చుకుంది. కానీ దేశంలోనే ప్రజలకు వ్యాక్సిన్ అందుబాటులో లేకపోవడంతో 95 ప్రపంచ దేశాలకు 6.63 కోట్ల డోస్‌ల కోవిడ్ వ్యాక్సిన్ సరఫరా చేసి మధ్యంతరంగా ఆపేసింది. ఈ నెలాఖరుకు మళ్లీ ఎగుమతులు పునరుద్ధరిస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. కానీ చైనా మాత్రమే తను తయారు చేసిన వ్యాక్సిన్‌లను తన దేశ పౌరులతో పాటు ప్రపంచంలోని వందకు పైగా దేశాలకు సరఫరా చేస్తోంది. ఒకవైపు తన దేశంలోని 63.4 శాతం పౌరులకు పూర్తి వ్యాక్సినేషన్ చేసింది. మరోవైపు ఈ ఏడాది (2021) ప్రపంచ దేశాలకు 200 కోట్ల డోస్‌ల వ్యాక్సిన్ సరఫరా చేస్తామని చైనా వాగ్దానం చేసి అందులో ఇప్పటి వరకు (సెప్టెంబర్ మధ్యకు) 79.7 కోట్ల డోస్‌లు సరఫరా చేసింది. పశ్చిమ దేశాలు కోవిడ్ వ్యాక్సిన్‌తో వ్యాపారం చేస్తే చైనా అధ్యక్షుడు సీ జిన్‌పింగ్ మాత్రం తమ దేశంలో తయారయ్యే వ్యాక్సిన్‌లు ప్రపంచ ఉమ్మడి అవసరాలకు ఉపయోగపడతాయని ప్రకటించి మాట నిలబెట్టుకున్నారు. ఈ విషయంలో మరో చిన్న దేశం సోషలిస్టు క్యూబా గురించి ఘనంగా చెప్పుకోవాలి. సుమారు 1.8 కోట్ల మంది జనాభా ఉన్న క్యూబా దేశంలోని ప్రతి 100 మందికి 160 డోస్‌ల వ్యాక్సిన్ వేసింది. అంటే జనాభాలో సుమారు 80 శాతం మందికి రెండు డోస్‌లు వేసింది. ఈ విషయంలో అది అమెరికా, చైనా ఇతర అభివృద్ధి చెందిన దేశాల కన్నా చాలా ముందుంది. అంతేకాదు. చిన్న దేశం అయినా, అమెరికా ఆంక్షలను ఎదుర్కొంటూ కూడా అది 'అబ్దాలా' పేరుతో తన స్వంత కరోనా వ్యాక్సిన్ ఉత్పత్తి చేసుకుని లాటిన్ అమెరికా లోనే స్వంత వ్యాక్సిన్ తయారు చేసుకున్న దేశంగా ఘనత వహించింది. 'అబ్దాలా' వ్యాక్సిన్ కాకుండా సోబెరనా–2తో సహా మరో మూడు వ్యాక్సిన్‌లను ఉత్పత్తి చేస్తోంది. చైనాలో తన దేశంలో కరోనా మహమ్మారిని కట్టడి చేయడంతోపాటు, దాదాపు దేశ ప్రజలందరికి వ్యాక్సిన్ వేయడమే కాకుండా ప్రపంచ దేశాలకు పెద్ద ఎత్తున సరఫరా చేస్తుండడంతో అమెరికా ఇతర పశ్చిమ దేశాల మీద ఒత్తిడి పెరిగింది.

స్వార్ధ బుద్ధి, స్వేచ్ఛా మార్కెట్ పేరుతో వారు ఆడుతున్న కపట నాటకం ప్రపంచ దేశాల ముందు బట్టబయలైంది. దాంతో విధిలేని పరిస్థితుల్లో తాము కూడా ప్రపంచానికి 100 కోట్ల డోస్‌ల కరోనా వ్యాక్సిన్‌ను ఈ ఏడాది చివరికి సరఫరా చేస్తామని గత నెల జరిగిన జి7 శిఖరాగ్ర సభ ప్రకటించింది. ఇందులో అమెరికా 50 కోట్ల డోస్‌లు, బ్రిటన్ 10 కోట్ల డోస్‌లు... ఇలా వాగ్దానాలు చేశాయి. కానీ ఇప్పటి వరకు ఈ దేశాల వాగ్దానాలు మాటల్లోనే వున్నాయిగానీ ఆచరణ రూపం దాల్చలేదు. ఏదేమైనా ప్రపంచ ప్రజలందరికీ కరోనా వ్యాక్సిన్‌లు వేయడం, అది కూడా అతి త్వరగా వేయడం నేడు తక్షణం జరగాల్సిన పని. లేకుంటే కరోనా కొత్త వేరియంట్లు పుట్టుకొచ్చే ప్రమాదం ఉంది. అదే జరిగితే గత రెండు సంవత్సరాలుగా విలయాన్ని చవిచూసిన ప్రపంచం మరో కొత్త విలయం లోకి ప్రవేశించే అవకాశం ఉంది. దాన్నుండి పేద దేశాలే కాదు... ధనిక దేశాలు కూడా తప్పించుకోలేవు.

# చింతనా ధోరణుల సమన్వయకుడు

భారతీయ తత్వశాస్త్ర తీరుతెన్నుల గురించి సాధికారంగా మాట్లాడిన ఇద్దరు ముగ్గురు తెలుగు వాళ్ళలో ప్రముఖంగా చెప్పుకోవలసిన పేరు కొత్త సచ్చిదానందమూర్తి (1924–2011). భారతీయ తత్వశాస్త్రానికి, విద్యారంగానికి ఆయన విశేషమైన సేవలు అందించారు. సర్వేపల్లి రాధాకృష్ణ తర్వాత భారతీయ తాత్విక సాంప్రదాయాన్ని ముందుకు తీసుకువెళ్లినవారు కొత్త సచ్చిదానందమూర్తి అని ప్రొఫెసర్ వేదపారాయణ అన్నారు. అధిభౌతిక శాస్త్రం నుంచి రాజనీతి శాస్త్రం దాకా అనేక కీలక అంశాల గురించి సచ్చిదానందమూర్తి మౌలిక ప్రతిపాదనలు చేశారు. అంతకంటే ముఖ్యంగా పాశ్చాత్యతాత్వికుల ఆలోచనల గురించి కూడా స్వతంత్ర పరిశీలనలు, విశ్లేషణలు చేశారు. భారతీయ మత సిద్ధాంతాలతో పాటు జుడాయిజం, క్రిస్టియానిటీ, ఇస్లాం, టావోయిజం లాంటి విదేశీ మత సిద్ధాంతాలను గురించి కూడా ఆయన లోతైన విశ్లేషణ చేశారు. సచ్చిదానందమూర్తి తన గురించి ఇలా చెప్పుకున్నారు: 'నా ఆలోచనలు చాలా బలంగా వేదాంత సంప్రదాయంలో, కొంతవరకు బుద్ధుడి బోధనలో వేళ్ళూనుకుని ఉన్నాయి. అస్తిత్వవాద రచనలు, ముఖ్యంగా యాస్పర్స్ రచనలు నన్ను ఎక్కువగా ప్రభావితం చేశాయి. హైడెగ్గర్, బుబర్, మార్సెల్, నిబర్ లాంటి అనేక మందికి నేను రుణపడి ఉన్నాను'. ఇదే సందర్భంలో తాను చేయాల్సిన పని వేదాలను తిరిగి వ్యాఖ్యానించడం, అస్తిత్వవాదాన్ని కొనసాగించడం కాదనే స్పృహ ఆయనకు స్పష్టంగా ఉంది. మనో వైజ్ఞానిక శాస్త్రాన్ని, సాంస్కృతిక మానవశాస్త్రాన్ని భాషాశాస్త్ర విశ్లేషణలను సమన్వయం చేసుకుని ప్రయాణించాల్సిన అవసరాన్ని గురించిన స్పష్టమైన అవగాహనతో ఆయన రచనలు సాగాయి, విశ్లేషణలు నడిచాయి. బౌద్ధంతో ప్రేరణ పొందిన సచ్చిదానందమూర్తి సహజంగానే నిరంతరం యుద్ధమేఘాలు ఆవరించి ఉన్న వర్తమాన ప్రపంచంలో శాంతిని గురించి ఎక్కువగా ఆలోచించారు. ఆ ఆలోచన లోంచే ఒక శాంతి కాముకుడుగా 'The Quest for Peace' అనే పుస్తకం రాశారు. మనుషులు నైతికత్వాన్ని పెంపొందించుకోవడం ద్వారా మొత్తం ప్రపంచంలో శాంతిని నెలకొల్పడం సాధ్యమవుతుందని ఆయన బలంగా నమ్ముతారు. అశోక్ వొరా లాంటి వాళ్ళు భావించినట్లుగా సచ్చిదానందమూర్తి ప్రధానంగా vedantic theism చేత ప్రభావితమయ్యారు. అయితే ఆయనలో హేతువాద ఛాయలు ఏమాత్రం తక్కువగా లేవు. ఈ హేతువాద ఆలోచనలతోనే సచ్చిదానంద మూర్తి భారతీయ తాత్విక సంప్రదాయం గురించి మౌలిక విశ్లేషణలు చేశారు. భారతీయ తాత్విక సాంప్రదాయం కేవలం మార్మిక అంశాలకు సంబంధించినదని, శతాబ్దాలుగా అది ఎటువంటి మార్పుకు గురికాకుండా కొనసాగుతుందనే అభిప్రాయాన్ని ఆయన ఖండించారు. ఆయన దృష్టిలో ఈ అభిప్రాయాన్ని ఎక్కువగా ప్రచారం చేసింది ప్రాచ్య వాదులు (Orientalists), మిషనరీలు. ఈ విషయాన్ని ఆయన సోదాహరణంగా వివరించారు. నిజానికి, సచ్చిదానందమూర్తి దృష్టిలో చాలామంది భారతీయ పరిశోధకులు కూడా ఇదే ఆలోచనా ధోరణిలో కొనసాగారు. ఫలితంగా వాళ్లు ఒకానొక ఆత్మన్యూనతకు గురయ్యారు. ఈ న్యూనత నుంచి బయటపడడం అనేది దేశీయమైన శాస్త్రీయ విషయాలను పరిశీలించి వాటిని నొక్కిచెప్పటం వల్ల సాధ్యమవుతుందని ఆయన విశ్వసించారు. ఈ విషయంలో తన కర్తవ్యాన్ని ఆయన చాలా ప్రతిభావంతంగా నిర్వహించారు. దేశీయంగా ఉన్న చరిత్రను సరిగ్గా అర్థం చేసుకోకపోవడం, రాజకీయశాస్త్రం, అర్థశాస్త్రం, ఖగోళశాస్త్రం, గణితశాస్త్రం, రసాయనిక శాస్త్రం, వైద్యశాస్త్రం లాంటి వాటిని పట్టించుకోకపోవడం అనేది నిర్యాణం, మోక్షం లాంటి వాటి మీద ఎక్కువ దృష్టిపెట్టడం వల్ల జరిగిందని సచ్చిదానందమూర్తి అభిప్రాయం. భారతీయ తత్వశాస్త్రం మౌలికంగా మార్మికతను గురించినదనే భావం బలపడటానికి కూడా ఇదే కారణం. కౌటిల్యుడు, వరాహమిహిరుడు లాంటి వాళ్ల గురించి లోతుగా ఆలోచించి ఉన్నట్లయితే పరిస్థితి వేరే విధంగా ఉండేదని, దేశీయమైన విషయాలను గురించి ఆత్మన్యూనత తలెత్తేది కాదని సచ్చిదానందమూర్తి బలంగా నమ్మారు. వేదాలను ఆయన క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. ఈ ప్రపంచం బాధామయమని, దాన్ని తప్పించుకోవడం మానవజన్మ అంతిమలక్ష్యం అని వేదాల్లో ఎక్కడా లేదని సచ్చిదానందమూర్తి స్పష్టం చేశారు. అసలు వేదాలు స్వర్గలోకపు జీవితాన్ని గురించి కాక ఈ భూమి మీద జీవితాన్ని గురించే చెప్పాయి అనేది ఆయన నిశ్చితాభిప్రాయం. పురోగతి అంటే మరింత మెరుగైన, సంతోషకరమైన జీవితం కోసం మనిషి చేసే నిరంతర ప్రయత్నం అయితే, వేదాలు ఈ విషయాన్ని గురించి విశేషమైన ఆలోచనలు మన ముందు ఉంచాయని ఆయన నిర్ధారించారు. భారతీయ చరిత్ర గురించి సచ్చిదానందమూర్తి పరిశీలనలు మరింత ఆసక్తికరంగా ఉంటాయి. ఆయన ఇలా అన్నారు: »Imperialists, Missionaries and Marxists did not find Indian history meaningful'. ఈ విషయాన్ని నిరాకరిస్తూ భారతదేశ చరిత్ర గురించి ఆయన ఒక మౌలిక ప్రతిపాదన చేశారు. పాశ్చాత్య ప్రపంచం భారతదేశంలోకి వచ్చేంతవరకు భారతీయులకు చారిత్రక స్పృహ లేదని వలసవాద ఆలోచనలను గట్టిగా ఖండించారు. అలాగే దేశీయంగా ఉన్న వలసవాద మేధావులను కూడా విమర్శించారు. ఆర్యన్ ఔన్నత్యం, ద్రావిడ ఆటవికత్వం అనే ద్వంద్వంలో చిక్కుకుని ఆర్యులు దేశానికి నాగరికతను, ఉన్నతస్థాయి మతాన్ని అందించారని దేశీయ వలసవాద మేధావులు చేస్తున్న వాదన అర్థరహితమని ఆయన కొట్టివేశారు. సచ్చిదానందమూర్తి విశ్లేషణ ప్రకారం భారతీయ సమాజం ఎప్పుడూ నిశ్చలంగా లేదు. మిగతా సమాజాల వలే అది ఆదిమ, బానిస, భూస్వామ్య, రాచరిక, సామ్రాజ్యవాద దశలను దాటి ప్రజాస్వామ్యంలోకి ప్రవేశించింది. ఈ క్రమాన్ని గుర్తించకపోవడం వలసవాద ఆలోచనా ఫలితం తప్ప వేరుకాదనేది ఆయన అభిప్రాయం. భారతీయ తత్వశాస్త్రాన్ని, పాశ్చాత్య తత్వశాస్త్రాన్ని సమన్వయం చేసుకోవాల్సిన అవసరాన్ని అనేక సందర్భాల్లో సచ్చిదానంద మూర్తి నొక్కిచెప్పారు. ప్రాచీన కాలం నుంచి 20వ శతాబ్దం వరకు ఉన్న భారతీయ తత్వశాస్త్ర శాఖలను గురించి చర్చించటంతో పాటు పాశ్చాత్య తత్వ శాస్త్ర అధ్యయన అవసరాన్ని తన రచనల్లో మూర్తి అనేకచోట్ల గుర్తుచేశారు. ఆయన అభిప్రాయం ప్రకారం వర్తమాన ప్రపంచంలో సైన్స్, సాంకేతిక పరిజ్ఞానం ఒక కొత్త చారిత్రక అస్తిత్వాన్ని ముందుకు తెచ్చాయి. ఇది ఒక రకంగా పాశ్చాత్య తత్వశాస్త్ర ఆలోచనల ఫలితం. అందువల్ల మన సమకాలీన అస్తిత్వాన్ని అర్థం చేసుకోవడానికి పాశ్చాత్య తత్వశాస్త్రం అవసరమని సచ్చిదానంద మూర్తి భావించారు. భారతీయ తాత్వికశాఖ లైన హిందూ, జైన, లోకాయత, బౌద్ధం గురించి, వాటి చారిత్రక మూలాల గురించే కాకుండా పాశ్చాత్య



తత్వశాస్త్రంలో కీలకాంశాలుగా గుర్తించబడిన అనేక విషయాలను చాలా సులభతరంగా ఆయన వివరించారు. ఇవాళ మనం చాలా సందర్భాల్లో చెప్పుకుంటున్న అంబేద్కర్ ఆలోచనల గురించిన స్పష్టమైన అభిప్రాయాలను సచ్చిదానందమూర్తి చాలాకాలం క్రితమే వ్యక్తం చేశారు. ఆయన దృష్టిలో 'కులనిర్మూలన' గ్రంథంలో అంబేద్కర్ వెలిబుచ్చిన అభిప్రాయాలు చాలా కీలకమైనవి. అలాగే గాంధీ మీద అంబేద్కర్ పెట్టిన విమర్శను ఆయన పూర్తిగా ఆమోదించారు. సచ్చిదానందమూర్తి దృష్టిలో రమణమహర్షి, అరవిందో, గాంధీ లాంటివాళ్ళు తాత్వికులు కారు. వాళ్లను అరిస్టాటిల్, స్పినోజా లాంటి తాత్వికులతో పోల్చలేం. రమణ మహర్షి, అరవిందోలు దైవజ్ఞులు లేక యోధులు మాత్రమే. అగస్టీన్ లాగ గాంధీ సత్యాన్వేషి. ఈ అన్వేషణలో ఆయనను నడిపించింది అంతర్గతమైన ఒత్తిడి అని ఆయన అంటారు. భారతదేశానికి ఏది కావాలో నెహ్రూకి తెలిసినంతగా మరెవరికీ తెలియదని సచ్చిదానందమూర్తి అన్నారు. తెలుగువాడిగా తాత్వికరంగంలో సచ్చిదానందమూర్తి చేసిన కృషి అద్వితీయం. ఇంగ్లీషులో రచనలు చేయటం వల్ల ఆయన కృషి మిగతా ప్రపంచానికి ఎక్కువగానే తెలిసింది. ఆ స్థాయిలో ఆయనకి గుర్తింపు కూడా వచ్చింది. అయితే ఆయన వీటిని పెద్దగా పట్టించుకోకుండా తెనాలి పక్కనున్న జాగర్లమూడి అనే చిన్న గ్రామంలో చివరి వరకు పుస్తకాల మధ్య తనను తాను బంధించుకుని అంతిమక్షణం వరకు కొత్త విషయాలను శోధించే పని కొనసాగించారు. వర్తమాన చారిత్రక సందర్భంలో జ్ఞానపు అఖండ తల గురించిన మిత్‌లు చెదిరిపోయాయి. అన్నిటినీ సమగ్రంగా వివరించగలిగే శాస్త్రీయ సిద్ధాంతం అనేది ఏదీ కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో భారతీయ తత్వశాస్త్రం నుంచి రాజనీతిశాస్త్రం దాకా ఉన్న అనేక ప్రాచీన, ఆధునిక విషయాలను విశ్లేషిస్తూ సచ్చిదానందమూర్తి చేసిన రచనలు శకలాలుగానైనా మనకి ఎంతగానో ఉపకరిస్తాయి. చాలా విషయాల గురించి స్పష్టమైన వైఖరి తీసుకోవటానికి కూడా సహకరిస్తాయి.

## బుడిగ జంగల కాలానిలో నాటిన మొక్కలను, పారిశుధ్య పర్యవేక్షించిన మున్సిపల్ కమిషనర్ స్వరూప రాణి



జగిత్యాల, సెప్టెంబర్, 24 (ప్రజాపాలన ప్రతినిధి): పట్టణములో హరితహారం లో భాగంగా బుడిగ జంగల కాలానిలో నాటిన మొక్కలను,పారిశుధ్య పనులను, పట్టణములో వ్యాక్సిన్ సెంటర్ల ను మున్సిపల్ కమిషనర్ స్వరూప రాణి పర్యవేక్షించినారు. వంగిన మొక్కలు, ట్రీ గార్డ్స్ వంగిన వాటిని సరిచేయడం, అక్కడి ప్రజలకు ఎవరి ఇంటి ముందు ఉన్న మొక్కలకు ప్రతి రోజు నీరు పోసి పెంచాలని అలాగే కాపాడుకోవలని అవగాహన కల్పించారు. కాలనిలో వర్షము వలన వచ్చిన నీటిని తొలగించినారు. ఆయిల్ బాల్స్ వేయించి అంటి లార్వా స్ప్రే చేయించినారు. ప్రస్తుత సీజనల్ కాలము దృష్ట్యా పరిసరములు పరిశుభ్రముగా ఉంచుకోవాలని, చెత్తను తడి పొడిగా వేరు చేసి మున్సిపల్ వాహనమునకు మాత్రమే అందిచాలని మురికి కాలువలో చెత్త వేయవద్దని అవగాహన కల్పించారు. అక్కడే ఉన్న పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ పరిసరములతో పాటు ఇంటి పరిసరములను పరిశుభ్రముగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు. పట్టణములోని వ్యాక్సిన్ సెంటర్లను పరిశీలించి, అన్ని వార్డులలో 100 శాతం వ్యాక్సిన్ వార్డులుగా ప్రకటించుటకుగాను పట్టణ ప్రజలందరికీ వ్యాక్సిన్ వేయించుకోవలాని అవగాహన కల్పించాలని అధికారులకు తెలిపారు. కమిషనర్ వెంట డి.ఈ రాజేశ్వర్, సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ మరియు సిబ్బంది ఉన్నారు.

## ప్రజానాట్య మండలి రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి



ఇబ్రహీంపట్నం,సెప్టెంబర్ 24 ప్రజాపాలన ప్రతినిధి :సెప్టెంబర్28.29.30 తేదీలలో సూర్యాపేట లో జరిగే ప్రజానాట్యమండలి తెలంగాణ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి.ప్రజానాట్యమండలి రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల యాదగిరి.కళ కళ కోసం కాదు కళ ప్రజల కోసం అంటూ ప్రజానాట్యమండలి ప్రజలకోసం పనిచేస్తోంది అని ప్రజా నాట్యమండలి రాష్ట్ర నాయకులు యాదగిరి అన్నారు.చారిత్రాత్మక మైనతెలంగాణ సాయుధ పోరాటం ల గడ్డ మీద ప్రజానాట్యమండలి రాష్ట్ర రెండవ మహాసభ లు జరుగుతున్నాయని అన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం సాగిస్తుందని, రాష్ట్రంలో మూఢ నమ్మకాల పైన ప్రజలను చైతన్య వంతం పర్చడంలో ప్రజానాట్యమండలి ముందు ఉంటుందని అన్నారు. పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండకట్టడం లో తన పాట ఆట ద్వారా ప్రజలను చైతన్యవంతం చేస్తుంది ప్రజానాట్యమండలి. సూర్యాపేట లో జరిగే రాష్ట్ర మహాసభలకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ నుండి పెద్ద ఎత్తున్న కళాకారులు పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు.

## 'ముషంపల్లి' నిందితులను శిక్షించాలి: ఎంపీ కోమటిరెడ్డి

నల్లగొండ, సెప్టెంబరు 24, ప్రజాపాలన ప్రతినిధి:తల్లి వయసున్న మహిళను హత్యాచారం చేసిన నిందితులకు శిక్ష పడేలా జిల్లాలో ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటుచేయాలని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా ముషంపల్లిలో బాధిత మహిళ కుటుంబసభ్యులను ఎంపీ శుక్రవారం పరామర్శించి రూ.50 వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటుచేసి నిందితులకు త్వరగా శిక్ష పడేలా చూడాలన్నారు. రెండు నెలల్లో కేసు విచారణ పూర్తి చేసి శిక్ష ఖరారు చేయాలన్నారు. అదేవిధంగా గ్రామస్థుల సమక్షంలో శిక్షను అమలు చేయాలన్నారు. సభ్యసమాజం సిగ్గుపడేలా తల్లి వయసున్న మహిళను హత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. పోలీసులను ప్రజాప్రతినిధులకు, నాయకుల కోసమే కాకుండా గ్రామాల్లో నిత్యం పెట్రోలింగ్ చేయడానికి వినియోగించాలన్నారు. మహిళలపై దాడులు పునరావృతం కాకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ ఘటనపై రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాస్తానని వెంకటరెడ్డి తెలిపారు.

## అజారుద్దీన్‌పై రేవంత్ విజయం

సంగారెడ్డి,సెప్టెంబరు 24, ప్రజాపాలన ప్రతినిధి: జిల్లాలోని జహీరాబాద్ బాగారెడ్డి స్టేడియంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, అజారుద్దీన్ టీంల మధ్య క్రికెట్ మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచి రేవంత్ రెడ్డి టీం ఫీల్డింగ్ ఎంచుకుంది. ఈ మ్యాచ్‌లో రేవంత్ టీం విజయం సాధించింది. ఒక బంతి మిగిలి ఉండగానే రేవంత్ టీం లక్ష్యాన్ని చేధించింది. అజహర్ టీం మొదట బ్యాటింగ్ చేసి 130 పరుగులను చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసి 7 వికెట్ల కోల్పోయి లక్ష్యాన్ని రేవంత్ టీమ్ ఛేదించింది. ఈ మ్యాచ్‌తో కాంగ్రెస్ నాయకుల్లో ఉత్సాహం నిండింది. జహీరాబాద్‌లోని బాగారెడ్డి స్టేడియంలో రాజీవ్ గాంధీ మెమోరియల్ కప్ క్రికెట్ మ్యాచ్ జరిగింది. రేవంత్ ఎలెవన్, అజారుద్దీన్ ఎలెవన్ జట్ల మధ్య పది ఓవర్ల మ్యాచ్ నిర్వహించారు. మ్యాచ్‌ను తిలకించేందుకు అభిమానులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చారు. మ్యాచ్‌కు దామోదర రాజనర్సింహ, గీతారెడ్డి, షబ్బీర్ అలీ తదితరులు విచ్చేసారు.

# స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

### డి.కిషన్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 24 ప్రజాపాలన ప్రతినిధి : స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ.21వేలు నిర్ణయించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు మంచాల మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎం.పి.డి.ఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మంచాల మండల కన్వీనర్ పోచమోని కృష్ణ అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు డి.కిషన్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం కేంద్ర రాష్ట్ర నిధులతో నడిచే పథకాలలో పని చేస్తున్న వారికి ఉద్యోగ, భద్రత, కనీస వేతనాలు కల్పించకుండా ఉన్న పథకాలనే ఎత్తివేయాలనే కుట్ర చేస్తున్నారని అన్నారు. కోవిడ్ కాలంలో ముందు వరుసలో పనిచేసిన అంగన్వాడీ, ఆశా కార్యకర్తల సంక్షేమాన్ని గాలికి వదిలేసి వారికి కల్పించాల్సిన చట్టబద్ధ హక్కులు కల్పించకుండా శ్రమదోపిడి చేస్తున్నారని అన్నారు, అతి తక్కువ వేతనాలు ఇస్తూ పని భారం మోపుతూ ఇఎస్ఐ, ఈపీఎఫ్,ఫేన్షన్ గ్రాట్యుటీ భీమా లాంటి సౌకర్యాలు కల్పించకుండా వీరితో వెట్టి చాకిరి చేయిస్తున్నారని మండిపడ్డారు, కరోనా కాలంలో అనేక మంది ఈ పథకాలలో పనిచేస్తూ మరణించిన అంగన్వాడీ, ఆశాలను ఆదుకోవాల్సిన ప్రభుత్వాలను వారి కుటుంబాలను గాలికొలేశాయని అన్నారు.ఆన్లైన్ పేరిట అదనపు పనులు చేయించి ఇబ్బందులకు, అనారోగ్యాలకు గురిచేస్తున్నారని మండిపడ్డారు, ఆరోగ్య రంగానికి స్త్రీ, శిశు సంక్షేమ రంగాలకు బడ్జెట్లో కేటాయింపులు తగ్గించి పేద ప్రజలను అనారోగ్యాలకు గురి చేస్తున్నారని అన్నారు. కావున కేంద్ర ప్రభుత్వ స్కీం లను రక్షించుకోవాలన్నా, లబ్ధిదారులకు, స్కీం వర్కర్లకు బ్రతుకు భద్రత కావాలన్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు వైదేవి,పద్మ ఆశా యూనియన్ నాయకులు అమృత, పారిజాత, నవనీత, సంతోష, మధ్యాహ్న భోజన కార్మిక యూనియన్ నాయకులు సరిత, పద్మ, అలివేలు, అనసూయ, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

## 27న జరిగే భారత బందును జయప్రదం చేయాలి: అఖిలపక్షం...



పాలేరు సెప్టెంబర్ 24 ప్రజాపాలన ప్రతినిధి :కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఈరోజు నేలకొండపల్లి సిపిఎం పార్టీ మండల నాయకులు ఏ రామారావు అధ్యక్షతన సమావేశం జరిగింది ఈనెల 27న జరిగే భారత బందును జయప్రదం చేయాలని ఈ బందుకు రైతులు కార్మికులు వ్యాపార వర్గాలు ఈ బంద్ కు పూర్తిగా సహకరించాలని కోరారు ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడ్డు బొందయ్య, బచ్చలకురి నాగరాజు,జీరిపోతుల అంజని,సిపిఐ పార్టీ నాయకులు మారిశెట్టి వెంకటేశ్వర్లు, సిపిఐ ఎంఎల్ నాయకులు రామదాసు, టిడిపి పార్టీ నాయకులు మల్లయ్య, సిపిఎం నాయకులు కె.వి.రెడ్డి,రచ్చ నర్సింహారావు, పగిడికత్తులనాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల పోడు భూములను లాక్కొని ఎఫిసీకు లీజ్

### సేవాలాల్ సేన జాతీయ అధ్యక్షుడు భూక్యా సంజీవ్ నాయక్



వికారాబాద్ బ్యూరో 24 సెప్టెంబర్ ప్రజాపాలన : పోడు భూములను గిరిజనులు వ్యవసాయం చేసి తమ కుటుంబాలను పోషించుకుంటారని సేవాలాల్ సేన జాతీయ అధ్యక్షుడు భూక్యా సంజీవ్ నాయక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని స్త్రీ శక్తి భవనంలో సేవాలాల్ సేన జిల్లా స్థాయి సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి రెండు సంవత్సరాలకు ఒక సారి సేవాలాల్ అనుబంధ కమిటీల నియామకం, శిక్షణ నిర్వహిస్తామని పేర్కొన్నారు. గిరిజన జాతి జీవన శైలి, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు, గిరిజనులకు రాజ్యాంగ పరమైన హక్కుల గురించి అవగాహన కల్పిస్తామని స్పష్టం చేశారు. సిఎం కేసీఆర్ తండాలను గ్రామ పంచాయతీలుగా చేశారు. కానీ, తండాలలో పని చేసే ఉద్యోగస్థులను మాత్రం గిరిజనేతరులను నియమిస్తున్నారని విమర్శించారు. గిరిజనులు సామాజికంగా, ఆర్థికంగా ఎదిగేందుకు తోడ్పడే విధంగా ప్రతి తండా గ్రామ పంచాయతీలో గిరిజనులనే నియమించాలని డిమాండ్ చేశారు. అటవీశాఖ వారు సంవత్సరానికి ఒక ఎకరానికి 8 రూపాయల చొప్పున ఎఫ్డిసీకి లీజుకు ఇస్తుందని వివరించారు. ఎఫ్డిసి వారు అధిక ఆర్థిక ఆదాయం వచ్చే మొక్కల్ని పెంచుతారని ఉద్ఘాటించారు. ఎఫ్డిసి సుమారు ఒక్క ఎకరానికి 1.50 లక్షల రూపాయలు లాభం పొందుతున్నారని ఆరోపించారు. ఎఫ్డిసికి ఇచ్చే భూములను గిరిపుత్రులకు ఇస్తే సంవత్సరానికి ఒక ఎకరాకు 8 వేల రూపాయలు ఇస్తామని ఘంటాపథంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సేవాలాల్ సేన అధ్యక్షుడు అంగోత్ రాంబాబు నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేనావత్ అజయ్ నాయక్, రాష్ట్ర అధికార ప్రతినిధి జటోవత్ రవినాయక్, రాష్ట్ర కార్యదర్శి శంకర్ నాయక్, రాష్ట్ర ఉద్యోగ సంఘం అధ్యక్షుడు ప్రతాప్ సింగ్ రాథోడ్, వికారాబాద్ జిల్లా సేవాలాల్ సేన అధ్యక్షుడు వదిత్య పరశురాం జాధవ్ తదితర గిరిజనులు పాల్గొన్నారు.

## టీకాతో కరోనా ను పారద్రోలాలి



బాలాపూర్:సెప్టెంబర్24,ప్రజాపాలన (ప్రతినిధి): కరోనా మహమ్మారి వైరస్ నివారణ కు టీకాతో భరోసా కలుగుతుందని, టీకా వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుందని స్థానిక కార్పొరేటర్ రామోజీ అమితా శ్రీశైలం చారి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 19వ డివిజన్ కార్పొరేటర్ రామోజీ అమిత శ్రీశైలం చారి, బాలాపూర్ ప్రాథమిక ఆరోగ్యం కేంద్ర సిబ్బంది ఆధ్వర్యంలో లోకయత్ కాలనీ పార్క్ లో టికా సెంటర్ ను మేయర్ తో ప్రారంభించి శుక్రవారం చివరి రోజున ఆ డివిజన్ లో ఉన్న కాలని లలో ప్రజలందరూ దాదాపు 350 మంది టీకాలు సద్వినియోగం చేసుకున్నారని చెప్పారు. స్థానిక కార్పొరేటర్ మాట్లాడుతూ.... కరోనా ను తరిమి కొట్టాలంటే ప్రతి ఒక్కరు టికనే శ్రీరామరక్ష అన్నారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రీనివాస్, నర్సింగ్ రావు, సరితా, అంజలి, పుష్పలత, పి రాజు, పారిశుద్ధ్య కార్మికుల సిబ్బంది, కాలనీ ప్రెసిడెంట్ లు వెంకట్ రెడ్డి, శశిధర్ రావు, నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ వ్యాక్సిన్ వేయించుకోవాలి



బోనకల్, సెప్టెంబరు 24, ప్రజాపాలన ప్రతినిధి: బోనకల్ మండలంలో ఆళ్లపాడు గ్రామంలో కరోనా వ్యాక్సిన్ కేంద్రం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమం సర్పంచ్ మర్రి తిరుపతిరావు ఆధ్వర్యంలో గ్రామంలో మైక్ ప్రచారం చేసి వ్యాక్సిన్ వేయించుకోని వారిని గుర్తించి వ్యాక్సిన్ వేసుకోవాలని తప్పనిసరిగా టికా వేసుకోవాలని సూచించారు ప్రతి ఒక్కరు ఈఅవకాశాన్ని వినియేగించుకోవాలని సర్పంచ్ కొరారు. గ్రామంలో కొద్ది మంది మాత్రమే ఉన్నందున ప్రతి ఇంటి కి తిరుగు కార్యక్రమన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం తిరుపతమ్మ, ఆశా కార్యకర్త రత్నకుమారి, పంచాయతీ కార్యదర్శి పరశురామ్, పంచాయతీ సిబ్బంది నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి



మేడిపల్లి, సెప్టెంబర్24 (ప్రజాపాలన ప్రతినిధి) : మురుగు నీటి శుద్ధీకరణ (ఎస్ టీ పీ) శివారు మున్సిపాలిటీలకు తాగునీరు అందించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ రూ 5వేల కోట్లు మంజూరు చేసిన సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, టీఆర్ఎస్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, గరిక సుధాకర్, హబ్సిగూడ డివిజన్ ప్రెసిడెంట్ డాక్టర్ బి. వి. చారీ ప్రధాన కార్యదర్శి కంచర్ల సోమిరెడ్డి, రామంతపూర్ డివిజన్ ప్రెసిడెంట్ ఎం.డి. మస్తాక్, లక్ష్మీనారాయణ, మనోహర్, నందికంటి శివ, అక్బర్, సూరం శంకర్, అబ్బు, మహబూబీ ,గణేష్, కొండల్ రెడ్డి,రామానుజం, వి. బి. నరసింహ, జగన్, బింగి శ్రీనివాస్, వెంకటేష్, టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైలవరం ఎంపీటీసీ గా ప్రమాణ స్వీకారం చేసిన తోమ్మంధ్యనిర్మల



ఎరుపాలెం సెప్టెంబరు 24, ప్రజాపాలన ప్రతినిధి: మైలవరం కృష్ణా జిల్లా మైలవరం గ్రామంలో మైలవరం ఎంపీటీసీగా తోమ్మంధ్య నిర్మల ప్రమాణ స్వీకారం చేశారు. ఎంపిడివో సుబ్బ రాజు, ఎలక్షన్ కమిషనర్ వెంకటేశ్వరరావు,నిర్మల తో ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ నిర్మల ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తోమ్మంధ్య యేసు, వైయస్సార్ సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాగర్ ప్రాజెక్టుకు కొనసాగుతున్న వరద



నాగార్జునసాగర్,సెప్టెంబరు 24, ప్రజాపాలన ప్రతినిధి: నల్లగొండ జిల్లాలోని నాగార్జునసాగర్ జలాశయానికి ఎగువ నుంచి శుక్రవారం కూడా వరద రాక కొనసాగింది. దీంతో సాగర్ ప్రాజెక్టు నాలుగు క్రస్ట్‌గేట్లను ఐదు అడుగుల మేర ఎత్తి నీటని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు(312.0450 టీఎంసీలు) కాగా, ప్రస్తుతం 590అడుగులు నమోదైంది. సాగర్ నుంచి కుడికాల్వ ద్వారా 8,144 క్యూసెక్కులు, ఎడమ కాల్వ ద్వారా 7,190 క్యూసెక్కులు, ప్రధాన జల విద్యుత్‌కేంద్రం నుంచి 32,561 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1800 క్యూసెక్కులు, నాలుగు క్రస్ట్‌గేట్ల నుంచి 32,400 క్యూసెక్కులు మొత్తంగా 82,095 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఎగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టు కుడిగట్టు జలవిద్యుత్‌కేంద్రంలో విద్యుదుత్పత్తి చేస్తూ 31,160 క్యూసెక్కులు, ఎడమగట్టు జలవిద్యుత్ కేంద్రంలో విద్యుదుత్పత్తి చేస్తూ 31,784 క్యూసెక్కులు మొత్తంగా 62,944 క్యూసెక్కుల నీటిని సాగర్ జలాశయానికి విడుదల చేస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు(215.8070టీఎంసీలు) కాగా, ప్రస్తుతం 882.50అడుగులు (202.0439టీఎంసీలు)గా ఉంది. ఎగువ నుంచి శ్రీశైలానికి 54,556 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది.

# పండక్కి రేఖమ్మ ఇచ్చిన చీరే కట్టుకుంట

## బతుకమ్మ కానుక చీరల పై హర్షం వ్యక్తం చేస్తున్న మహిళలు



మంచిర్యాల బ్యూరో, సెప్టెంబర్ 24, ప్రజాపాలన : కొక్కిరాల రఘుపతిరావు చారిటబుల్ ట్రస్ట్ అద్వర్యం లో పంపిణీ చేస్తున్న బతుకమ్మ కానుక చీరల స్థానిక మైళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చీరలు నాన్యతగా ఉండటవే కాకుండా పండగకు ఆడపడుచులు కట్టుకోవడానికి ఇష్టమైనవి గాఉ ండటం తో పార్టీ లకు అతీతంగా మా అందరిదీ సురేఖమ్మ పార్టీ యే అంటున్నారు మహిళలు. దసరా పండగ పూట ఇవే చీరలు కట్టుకుంటామంటూ పలువురు మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ రెడవరోజు మంచిర్యాల నియోజకవర్గం నస్పూర్ పురపాలక సంఘం పరిదిలో బతుకమ్మ కానుక చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నస్పూర్ లో స్థానిక మహిళలు మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల సురేఖ -ప్రేమ్ సాగర్ రావు ల చిత్రపటానికి పాలాభిషేకం చేసిన తమ అభిమానాన్ని చాటుకున్నారు. నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 1,2,14,15,18,19,21,22 వార్డులలో సురేఖ మహిళలకు చీరలను అందజేస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొక్కిరాల రఘుపతి రావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గత కొన్ని సంవత్సరాలుగా బతుకమ్మ కానుకగా చీరలను అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. మంచిర్యాల నియోజక వర్గంలో ఇప్పటికే 82 వేల మంది మహిళలకు చీరలను పంపిణీ చేయడానికి సన్నాహాలు చేయడం జరిగిందని తెలిపారు. ట్రస్టులో సభ్యులు కాని మహిళలు తమకు చీరలు కావాలంటూ దరఖాస్తు చేసుకోవడంతో వారికి కూడా ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఇచ్చిన హామీ మేరకు మరో ఏడేళ్లు చీరలను పంపిణీ చేస్తామ ని మహిళలకు సురేఖ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ పట్టణ అధ్యక్షులు భూపతి శ్రీనివాస్, ఫ్లోర్ లీడర్ సుర్మిళ వేణు,ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ బండారు సుధాకర్,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సంపత్ రెడ్డి, కౌన్సిలర్లు ,గెల్లు మల్లేష్ రజిత, తెనుగు లావణ్య దేవేందర్, నాయకులు అజయ్ గౌడ్,కూర్మిళ్ల మహేష్ ,గాండ్ల అంజయ్య, తిరుపతి, కూర్మిళ్ల పాశం, చంద్రయ్య , మారు మల్లయ్య,నరిగే నరేష్, అత్కపురం సతీష్,దారవేని తిరుపతి,మహిళ నాయకురాళ్లు నక్క రాజేశ్వరి,లక్ష్మీ, కురిమిల్ల భూదేవి,కుమారి, యశోద, అనూష , రాజేశ్వరి, పద్మ,లక్ష్మీ,హేమలత, కళావతి, స్రవంతి, శైలజ, పల్లవి, తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్, కేటీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



మేడిపల్లి, సెప్టెంబర్24 (ప్రజాపాలన ప్రతినిధి) : చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి మరియు గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి కేసీఆర్ మరియు మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ మురుగు నీటి శుద్ధీకరణ (ఎస్టిపి) శివారు మున్సిపాలిటీలకు తాగునీరు అందించేందుకు రూ 5,000 కోట్లు మంజూరు చేసినందుకు కేసీఆర్, కేటీఆర్ చిత్రపటానికి టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి కార్పొరేటర్ బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ టీఆర్ఎస్ నాయకులు కొండల్ రెడ్డి, వి బి నరసింహ, పండ్ల కిషన్ గౌడ్, కార్యకర్తలు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| జి.వి. శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492417684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| ఓవి.దుర్గారావు | భద్రాద్రి కొత్తగూడెం | 9581872881 |
| జె.రాంబాబు | అశ్వరరావుపేట | 9505678245 |
| బి.శ్రీకాంత్ | భద్రాచలం | 9398430470 |
| సి.సుధీర్‌కుమార్ | సుజాతనగర్ | 9701992529 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కె.సత్యం | పటాన్‌చెరు | 9866500289 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నందు | ఎర్రుపాలెం | 7416156349 |


## బడి సంగతి ఇలా ఉంటే చదువులు సాగేదెలా..?

### అంబేద్కర్ విద్యార్థి సంఘం నాయకుల ఆవేదన



బెల్లంపల్లి సెప్టెంబర్ 24 ప్రజా పాలన ప్రతినిధి: వర్షం పడితే చాలు ముందు వరద నీళ్లు,స్లాబ్ ఉరుస్తూ పెచ్చులూడుతున్న 60 ఏళ్ల క్రితం నిర్మించిన భవనము, భయం భయంగా బడికి పోతే ఓకే ఒక్క రూము అందులోనే బియ్యము, వంట సామాగ్రి, స్కూల్ కు సంబంధించిన ఫర్నిచర్, అందులో కూర్చోవడమే కష్టంగా ఉంటుందని, పాములు, తేళ్లు, వంటి విష పురుగుల బారినపడే అవకాశం ఉందని వీటితో పాటు భవనం ఎక్కడ కూలుతుందో అనే భయం విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు భయాందోళనకు గురవుతున్నారు,బడి సంగతి ఇలా ఉంటే ఇక చదువు సాగేదెలా అని ఓయు అంబేద్కర్ స్టూడెంట్స్ అసోసియేషన్ నాయకులు దుర్గం మల్లేష్ నేత, బోరు కుంట శివ నేత, మల్లేష్ నేత, అధికారులను ప్రశ్నిస్తున్నారు.ఇది ఎక్కడో కాదు తెలంగాణ రాష్ట్రంలోని మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం వేమనపల్లి మండలంలోని బుయ్యారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల పరిస్థితి.కే జి టు పి జి ఉచిత విద్యను అందిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ కనీసం ప్రాథమిక పాఠశాలలకు భవనాలు నిర్మించలేక పోతున్నారని ఇక తెలంగాణ రాష్ట్రం బంగారు తునక ఎలా అవుతుందని వారన్నారు.పాఠశాలలో కనీస సౌకర్యాలైన మరుగుదొడ్లు, ప్రహరీ గోడలు లేకపోవడం తో విద్యార్థులు ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, గతంలో పాఠశాల భవనం మంజూరు అయిన నిర్మాణ పనుల్లో లోపాల వలన అర్థాంతరంగా ఆగి పోయిందని, ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయిందని ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, సంబంధిత విద్యాశాఖ అధికారులు, కలెక్టర్, ప్రత్యేక దృష్టితో పాఠశాల భవనాన్ని నిర్మించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## సెప్టెంబర్ 30 వరకు వ్యాక్సినేషన్ 100 శాతం పూర్తి చేయాలి: ఎంపీడీవో రాజా శ్రీనివాస్





మల్లాపూర్, సెప్టెంబర్ 24(ప్రజాపాలన ప్రతినిధి):ప్రభుత్వం కరోనా మహమ్మారికి అడ్డుకట్ట వేసేందుకుగాను 18 ఏళ్లు పైబడిన అందరికీ కరోనా వ్యాక్సినేషన్ ప్రక్రియ ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లాపూర్ మండల కేంద్రంతో పాటు మండలం లోని అన్ని గ్రామాల గ్రామ పంచాయతీ కార్యాలయముల యందు కరోనా వాక్సినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో వ్యాక్సినేషన్ ప్రక్రియ ఈ నెల 30వ తేదీ వరకు వంద శాతం పూర్తి చేయాలని, ఇందు కోసం ప్రతి గ్రామ పంచాయతీ యందు వ్యాక్సినేషన్ శిబిరాన్ని ప్రారంభించామని ఎవరైనా కరోనా టీకా వేసుకోక, టీకా పై పలు భయాలు ఉన్న వారికి ఇంటింటికి ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు వెళ్లి వారికి అవగాహన కల్పించి టీకా వేయించాలని, టీకా పూర్తిగా వేసుకున్న ఇంటికి స్టిక్కర్ అతికించాలని ఎంపీడీవో రాజ శ్రీనివాస్ రేగుంట లోని వ్యాక్సినేషన్ కేంద్రాన్ని సందర్శించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు నరయ్య , సరికేల లక్ష్మీ మహిపాల్, దనరేకుల మల్లు సంతోష్ , పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వో లు, ఏ యన్ యంలు, ఆశావర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు ,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు వేదిక నుండి రైతులకు అవగాహన




ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 24 ప్రజాపాలన ప్రతినిది. :ఇబ్రహీంపట్నం మండలంలోని ఉప్పరిగూడ శుక్రవారం రైతు వేదికలో ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు రైతులకు పంట మార్పిడి గురించి అవగాహన సదస్సులు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఏవో వర ప్రసాద్ రెడ్డి మరియు మండల రైతు బందు కన్వీనర్ మొద్దు అంజి రెడ్డి జిల్లా రైతు బంధు సమితి సభ్యులు కాయితి మోహన్ రెడ్డి ఉప్పరిగూడ ఉపసర్పంచ్ బూడిద నరసింహారెడ్డిగా ఏ ఈ ఓ లు శ్రవణ్ కుమార్ మరియు రఘు మాట్లాడుతూ మన రాష్ట్రంలో వరి ధాన్యం నిల్వలు ఎక్కువగా ఉన్నందున రాబోయే యాసంగి నుంచి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు పప్పు ధాన్యాలు కూరగాయలు జొన్న ఆముదం పంటలు నేల కనుగుణంగా పంటలు వేసుకొని అధిక లాభం పొందాలని చెప్పారు అలాగే ప్రతిరోజు ఉదయం 10 గంటలనుండి 12 గంటల వరకు ఈనెల 30వ తేదీ వరకు రైతు అవగాహన సదస్సులు జరుగుతాయి కావున రైతులందరూ వీలు చేసుకుని హాజరై మీయొక్క సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో ఖాల్సా ఇబ్రహీంపట్నం కు చెందిన రైతులు పాల్గొన్నారు.

## భారత్ బంద్‌ను విజయవంతం చేయాలి



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 24 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యాచారం రంగారెడ్డి జిల్లా జాయింట్ సెక్రెటరీ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పి అంజయ్య పిలుపునిచ్చారు.లిసెప్టెంబర్ 27న జరిగే భారత్ బంద్ కు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సంపూర్ణ మద్దతు ఉపాధి హామీ పని దినాలు సంవత్సరానికి 200 రోజులు పెంచాలి. రోజుకూలీ 600 రూపాయలు ఇవ్వాలి. ఉపాధి హామీ పనులను పట్టణాలకు నగర పంచాయతీలకు. మున్సిపల్ కార్పొరేషన్ ల ఉన్న పేదలకు పెట్టడం కోసం అర్బన్ ఉపాధి హామీ చట్టం తేవాలిరైతు వ్యతిరేక నల్ల చట్టాలు రద్దు – కనీస మద్దతు ధరల చట్టం కోసం . మోడీ ప్రభుత్వం దేశ విదేశీ కార్పొరేట్ సంస్థలు అనుకూల విధానాలకు వ్యతిరేకంగా ఆసరా పింఛన్ నెలకు 5000 వేలు పెంచాలి. సుప్రీం కోర్ట్ ఆధారంగా వ్యవసాయ కూలీలకు కనీస వేతనం . 600 రూపాయలు చేస్తూ కేంద్ర ప్రభుత్వం జీవో తేవాలి. నిత్యావసర సరుకుల ధరల నియంత్రణ చట్టంకు కేంద్ర ప్రభుత్వం చేసిన సవరణ రద్దు చేయాలి. పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు నియంత్రణ లేకుండా పెరుగుతుండడంతో సామాన్య మధ్యతరగతి ప్రజానీకం పై తీవ్రమైన ఆర్థిక భారం పడుతుంది కనుక వెంటనే తగ్గించాలి. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలి. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం కార్యకర్తలు కూలీలు కార్మికులు సమస్త ప్రజానీకం పెద్ద ఎత్తున పాల్గొనవలసిందిగా కోరుతున్నాము.

## టిఆర్ఎస్ పార్టీ యూత్ వైస్ ప్రెసిడెంట్‌గా సోను సింగ్ లోహియా... మైనారిటీ వర్గాలల్లో హర్షం



మంచిర్యాల బ్యూరో, సెప్టెంబర్24, ప్రజాపాలన :టిఆర్ఎస్ పార్టీ యూత్ వైస్ ప్రెసిడెంట్ గా సోను సింగ్ లోహియా ను నియమిం చారు. దీంతో తమ వర్గాన్ని స్థానిక ఎమ్మెల్యే గౌరవించడం పట్ల స్థానిక మైనారిటీ వర్గాలల్లో హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పురస్కరించుకుని శుక్రవారం మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య సోను సింగ్ లోహియా ను అభినందించారు. ఈ సందర్భంగా సోను సింగ్ లోహియా మాట్లాడుతూ తన తండ్రి గారైన ప్రేమ్ సింగ్ లోహియా గత కొన్నేళ్లుగా ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు నాయకత్వంలో పని చేస్తూ పార్టీ అభివృద్ధి కి కృషి చేశారని గుర్తు చేశారు. తనకు పదవి ఇవ్వడంతో ఆయన తండ్రి కృషి కి ఫలితం దక్కిందని పేర్కొన్నారు. తన తండ్రి మరణానంతరం ఆయన ఆశయాలకు అనుగుణంగా దివాకర్ రావు గారి నాయకత్వంలో పని చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ పదవి ఇచ్చినందుకు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ ఆదేశానుసారం నడుచుకుంటూ పార్టీ అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గడప రాకేష్, బింగి ప్రవీణ్, శ్రీనివాస్ గౌడ్, పట్టెం రామకృష్ణ , రంజిత్ సింగ్ లోహియ, తాజిమ్ అమర్జీత్ సింగ్, ఆసిఫ్ ఖాన్ జియా, గోవిందుల రాజు, విశాల్ , గడప సాయి, ఉషా రాజన్ , మద్దికృష్ణ , పున్నం కుమార్, ఎం ఎ జావేద తదితరులు పాల్గొన్నారు.

## లక్ష రూపాయల విలువచేసే బల్లలు, బ్యాగులు, పుస్తకాలు అందజేత



మధిర సెప్టెంబరు 24, ప్రజాపాలన ప్రతినిధి: మాటూరు పేటగ్రామములో,ఉన్న ప్రాధమిక పాఠశాలకు, తానా ఫౌండషన్ వారు,, మరియు, సామినేని వ్యాజ్జయ్య మెమోరియల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో, పాఠశాలకు, ఒక లక్ష రూపాయల విలువచేసే బలను,బ్యాగులను,నోట్ బుక్స్ లను అందజేశారు.గతంలో మాటూరుపేట గ్రామానికి ఎన్నో సేవాకార్యక్రమాలు అందించారు.తానావారు, మరియు, సామినేని వ్యాజ్జయ్య ట్రస్ట్ వారు,దేశానికి రైతు సేవలు అవసరమని,రైతులకు,250 కిను,కోరోనాకష్టకాలంలో,,పల్స్ మీటర్లను,6లక్షల వ్యయంతో, వాటర్ ప్లాంట్ ను. అందజేశారు.కార్యక్రమంలో,తానా, మరియు,సామినేని వ్యాజ్జయ్య ట్రస్ట్ బాద్యులు, సామినేని నాగేశ్వరావు దంపతులు. రంగారావు బండి నాగేశ్వరావు వి టిని అందజేశారు.ఈ కార్యక్రమంలో, నెల్లూరు రవి మాదాల రాంబాబు, మాదల నరసింహారావు , శ్రీను, వాసు, కళాకారులు, చిలువేరు శాంతయ్య, మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## వ్యాక్సినేషన్ ప్రతి ఒక్కరు వేయించుకోవాలి: దోర్నాల రాము



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 24 ప్రజా పాలన ప్రతినిధి : ఇబ్రహీంపట్నం మండల పరిధిలో రాయపోల్ గ్రామం లో వ్యాక్సిన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగింది రాయపోల్ గ్రామ రెండో వార్డు దోర్నాల రాము ఆయన మాట్లాడుతూ ప్రజలు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కరుణ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని థర్డ్ వే వచ్చే అవకాశాలు ఉన్నాయి అని సూచిస్తున్నారు దాని ప్రకారం మన గ్రామంలో ప్రతి ఒక్కరు సస్యశ్యామలంగా ఉండాలని టీకా వేయించుకోవాలని దోర్నాల రాము తెలిపారు

# అత్వెల్లి గ్రామ రైతుల అడ్రస్ తారుమారు చేసిన ధరణి

### 2016లో ల్యాండ్ రికార్డ్ అప్డేషన్

### రెవెన్యూ సిబ్బంది నిర్లక్ష్యంతో ధరణి పోర్టల్ చుక్కలు చూపిస్తున్న వైనం

### వికారాబాద్ మండలం అత్వెల్లి గ్రామం 80 మంది రైతుల అరిగోస




వికారాబాద్ బ్యూరో 24 సెప్టెంబర్ ప్రజాపాలన : భూమి వివరాలు పక్కాగా ఉండాలి. భూమికి సంబంధించి ఏ వ్యక్తికి ఎంత ఉన్నదో పూర్తి వివరాలు ఉండాలి. కోర్టు కేసుల్లో, అసైన్డ్, పరిశ్రమలు, ఇతరత్రాలకు కేటాయించిన భూ వివరాలు ప్రణాళికబద్ధంగా ఉండాలి. ఒక సారి భూ రికార్డులన్నీ సక్రమంగా రికార్డు చేయగలిగితే తరతరాల వారికి అందుబాటులో ఉంటాయి. బతుకుదెరువు కోసం ఎవరు ఎక్కడికి వెళ్ళినా ఆ భూమి వివరాలన్నీ ఆ వ్యక్తులకే చెందేటట్లు ఉంటాయి. వ్యక్తి లేకపోయినా ఆ భూమికి సంబంధించిన పూర్తి హక్కులు ఆ వ్యక్తి వారసులకు చెందే విధంగా రికార్డుల్లో ఉండాలి. అలాంటి పక్కా సమాచారం తరతరాలకు అందుబాటులో ఉంచేందుకే 2016లో ల్యాండ్ అప్డేట్ రికార్డును సిఎం కేసీఆర్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టారు. ధరణి పోర్టల్ ను ప్రవేశపెట్టారు. ఒక వ్యవస్థ సక్రమంగా సజావుగా రూపాంతరం చెందాలి. వ్యవస్థలో పనిచేసే సిబ్బంది క్రమశిక్షణతో చేయగలగాలి. కింది స్థాయి సిబ్బందికి ఏ చిన్న అనుమానం వచ్చిన వెంటనే ఎప్పటికప్పుడు పై స్థాయి అధికారులను సంప్రదించాలి. తప్పులు దొర్లకుండా అన్నీ సక్రమంగా రికార్డు అవుతాయి. ఏ మాత్రం ఏమరుపాటు వహించిన సరిదిద్దలేనిదిగా రికార్డుల్లో నమోదవుతుంది. ఆ ఏమరుపాటే రైతుల పాలిట శాపంగా మారింది. వికారాబాద్ జిల్లా పరిధిలో గల వికారాబాద్ మండలానికి చెందిన అత్వెల్లి గ్రామంలో సుమారు 80 మంది రైతుల కష్టాల కన్నీళ్ళ గురించి ప్రస్తుతం తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. అత్వెల్లి గ్రామం అనే పేరుతో రెండు జిల్లాలలో ఉన్నది. రంగారెడ్డి జిల్లా మేడ్చల్ మండలంలో అత్వెల్లి గ్రామం ఉంది. అదేవిధంగా వికారాబాద్ జిల్లా వికారాబాద్ మండలంలో అత్వెల్లి గ్రామం ఉంది. వికారాబాద్ జిల్లాకు చెందిన అత్వెల్లి గ్రామ భూముల వివరాలు రంగారెడ్డి జిల్లాకు చెందిన మేడ్చల్ మండలంలోని అత్వెల్లి గ్రామంలో రికార్డుగా నమోదయ్యింది. వికారాబాద్ రెవెన్యూ కోడ్ 1509 కాగా మేడ్చల్ రెవిన్యూ కోడ్ 1504 గా ఉన్నది. కోడ్ లను అనుసరించి భూమి వివరాలను నమోదు చేయాల్సి ఉంది. కానీ, కింది స్థాయి సిబ్బంది పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో రైతుల పాలిట శాపంగా మారింది. భూమి రికార్డులను నమోదు చేసే సమయంలో కిందిస్థాయి సిబ్బంది చేసిన తప్పిదం కొట్టొచ్చినట్లుగా కనబడుతుంది. వికారాబాద్ జిల్లా పరిధిలోని సర్వే నంబర్లు 28, 41, 60, 62, 63, 82, 83, 92, 93, 94, 95, 107, 126, 127, 128, 129, 131, 163, 204, 206, 214, 215, 241లు ఉన్నాయి. కానీ, 82, 83, 92, 95, 107 సర్వే నంబర్లు కూడా రంగారెడ్డి జిల్లాలోని మేడ్చల్ మండలంలో రికార్డుల్లో వికారాబాద్ జిల్లా అత్వెల్లి గ్రామ రైతుల భూములు నమోదుకావడంతో అసలు సమస్య ప్రారంభమయ్యింది.

పంట రుణాలు భూ క్రయ విక్రయాలకు ఆటంకం :

మ్యుటేషన్, స్లాట్ బుకింగ్ చేయడానికి కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగిన పరిష్కారం లభించడం లేదు. వికారాబాద్ ఎంఆర్ఓను, ఆర్డీఓను, జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యం. ధరణి పోర్టల్ లో మార్పులు చేర్పులు చేసే అధికారం జిల్లా స్థాయి అధికారుల చేతిలో ఉండడమే ప్రధాన సమస్యగా మారింది. ఏ చిన్న తప్పును సవరించుకోవాలన్న నెలల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి వికారాబాద్ జిల్లా పరిధిలో గల వికారాబాద్ మండలానికి చెందిన అత్వెల్లి గ్రామ రైతుల సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తారని ఆశిద్దాం.



## మురికి కూపంలో కాలనీలు

### ఇక్కడున్న కాలనీవాసులకు విముక్తి ఎప్పుడు..?

బాలాపూర్, సెప్టెంబరు 24, ప్రజాపాలన ప్రతినిధి: ఇళ్లలోకి డ్రైనేజీ నీళ్లు.. వరద నీరు... చెరువులో నీరు.. చేరుకుందని పలువురు కాలనీవాసులు పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనీ మూడవ, నాల్గవ, డివిజన్లలో మధురపూరి కాలని, న్యూ మధుర పూరి కాలనీ, రోడ్స్ నెంబర్ 1,2,3, కాలనిలలో బయటకు వెళ్లాలన్నా లోపలికి వెళ్లాలన్నా బిక్కుబిక్కుమంటూ జీవనం గడుపుతున్నామని పలువురు కాలనీవాసులు మాకు ఎప్పుడు విముక్తి..? ప్రతినాయకుడు వస్తారు... చూస్తారు.... వారం పదిరోజులలో పూర్తి అవుతుందని మాతో చెప్పి వెళ్ళిపోతారు. ట్రంక్ లైన్ ఎప్పుడు పూర్తవుతుందో మేము ప్రశాంతంగా జీవించడం ఇంకెన్నాళ్లని కాలనీవాసులు వాపోతున్నారు. 18 సంవత్సరాల నుంచి జీవనం గడుపుతూ ఉన్నామని అన్నారు. ఈ రెండు మూడు సంవత్సరాల్లో వానాకాలం వచ్చిందంటే ఇంటి ముందర వరద డ్రైనేజీ వ్యవస్థ పొంగి పొర్లుతూ పోతుంటుందిని అన్నారు. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు ఎవరో.. ఒకరు మా కాలనీ వాసుల సమస్యలను శాశ్వత పరిష్కారం చేయాలని మహిళలు, పిల్లలు, వృద్ధులు, ఉద్యోగస్తులు, కాలనీవాసులు ప్రతి ఒక్కరూ ప్రాధేయపడుతూ వేడుకుంటున్నారు.

## అన్న వితరణ



మధిర, సెప్టెంబరు 24, ప్రజాపాలన ప్రతినిధి: మధిర వాస్తవ్యులు కీర్తిశేషులు కోమటి డి.రంగారావు లక్ష్మీ సీతమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు కోమటి డినరసింహారావు, శ్రీనివాస రావు,మధిర శివాలయం మాజీ చైర్మన్ మరియు మధిరసేవాసమితి ఉపాధ్యక్షులుజ్యోతి కృష్ణ కూతురు వేగి నేటి ప్రసాద్ వాణి మరియు వారి కుటుంబ సభ్యులకు డాక్టర్ వసంతమ్మగారి సేవా సదనము మానసిక దివ్యాంగుల పాఠశాలలో అన్న వితరణ చేసినారు ఈ సందర్భంగా కోమటిరెడ్డి శ్రీనివాసరావు ముందుగా కుటుంబ సభ్యులతో మొక్కలు నాటి మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ రూపం అన్ని దానాలలో అన్నదానం మహా పుణ్యం అందులో మానసిక దివ్యాంగుల అన్నదానం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు ఈ సందర్భంగా సేవా సంఘం డైరెక్టర్ కె. శిలా రామ్ మాట్లాడుతూ దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## 27న జరిగే భారత్ బంద్‌ను జయప్రదం చేయండి: అఖిలపక్ష రాజకీయ పార్టీల పిలుపు



మధిర, సెప్టెంబరు 24, ప్రజాపాలన ప్రతినిధి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఈనెల 27న నిర్వహించనున్న భారత్ బంద్ ను విజయవంతం చేయాలని అఖిలపక్ష నాయకులు కోరారు. శుక్రవారం సీపీఎం ఆఫీస్ లో జరిగిన అఖిల పక్ష రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల సంయుక్త సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ఈనెల 27 న జరిగే భారత్ బంద్ ను వర్తక వాణిజ్య వర్గాలు, చిరు వ్యాపారులు ఆటో కార్మికులు, హెూటల్ వ్యాపారులు అందరూ బంద్ లో స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా కేంద్రంలో మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిన రైతు వ్యతిరేక, కార్మిక వ్యతిరేక, ప్రజా వ్యతిరేక బిల్లులను రద్దు చేయాలని కోరుతూ అఖిల పక్ష రాజకీయ పార్టీలు భారత్ బంద్ కు పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా మధిర పట్టణం లోని వ్యాపార వర్గాలు, కార్మికులు, ప్రజలు, ఈ బందులో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, మిరియాల రమణ, సీపీఎం మండల పట్టణ కార్యదర్శులు మందా సైదులు, శీలం నర్సింహారావు, సిపిఐ మండల పట్టణ కార్యదర్శులు ఊట్ల కొండలరావు, బెజవాడ రవి,అఖిల పక్ష ప్రజాసంఘాల నాయకులు దారా బాలరాజు, అద్దంకి రవి, పెరుమాళ్లపల్లి ప్రకాశరావు, సత్యనారాయణ, నాగకృష్ణ,మద్దాల ప్రభాకర్,మురళి, మధు, మొదలగు వారు పాల్గొన్నారు.

## కష్టపడిపన ప్రతి కార్యకర్తకు టీఆర్ఎస్ పార్టీలో తప్పక గుర్తింపు: ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 23 ప్రజా పాలన ప్రతినిధి : ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని మంచాల మండల టీఆర్ఎస్ పార్టీ కమిటీలు ఎన్నికైన సందర్భంగా గురువారం రోజు నియోజకవర్గ మండలాల అధ్యక్షులు చిలుకల బుగ్గరాములు,చీరాల రమేష్ అలాగే ప్రధాన కార్యదర్శులు భాస్కర్ రెడ్డి,బహదూర్ మరియు మండల కమిటీ సభ్యులు టిఆర్ఎస్ పార్టీకి ఎన్నో సేవలు అందిస్తామని మండల నాయకులు తెలియజేశారు. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి కలిసి కృతజ్ఞతతో ఎమ్మెల్యేను సన్మానించారు. శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన మంచాల మండల టీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు వనపర్తి బద్రీనాథ్ గుప్తా మరియు ప్రధాన కార్యదర్శి గంటవిజయ్ మరియు మంచాల టిఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షులు బొట్టు ప్రవీణ్ గార్లు రాష్ట్ర యువనాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి కలిసి కృతజ్ఞతతో సన్మానించారు. ప్రశాంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## గద్దె మల్లేశ్వరరావు మృతికి ఆర్థిక సాయం అందించిన తెల్లకుల శ్రీనివాసరావు



బోనకల్, సెప్టెంబరు 24, ప్రజాపాలన ప్రతినిధి: బోనకల్ మండల కేంద్రంలో సిపిఎం పార్టీ బోనకల్ గ్రామ సీనియర్ శాఖ సభ్యుడు మరియు భవన నిర్మాణ కార్మికుడు గద్దె మల్లేశ్వరరావు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం రాత్రి 9 గంటలకు మరణించారు. మల్లేశ్వరరావు పార్థివదేహానికి సిపిఎం పార్టీ బోనకల్ మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. అదేవిధంగా చనిపోయిన మల్లేశ్వరరావు నిరుపేద కావున అతని దహన సంస్కార ఖర్చులకు బోనకల్ గ్రామ సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి తెల్లకుల శ్రీనివాసరావు 5000/- రూపాయలను మల్లేశ్వర కుటుంబానికి ఆర్థిక సాయం గా అందజేసినారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, బోనకల్ గ్రామ కార్యదర్శి తెల్లకుల శ్రీనివాసరావు, పార్టీ సభ్యులు చెన్నా లక్షా ద్రి, బిళ్ళ, విశ్వనాథం, గద్దె రామారావు, వార్డ్ మెంబర్ ఉప్పర, శ్రీను పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన



బోనకల్, సెప్టెంబరు 24, ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని రైతు వేదికల బోనకల్, రాయన్నపేట, మధ్య విందపురంఎల్,ముష్టికుంట్ల నందు వరి పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల అవగాహన గురించి వ్యవసాయ అధికారి అబ్బూరి శరత్ బాబు, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎర్రగుంట సాధన, దారగాని కళ్యాణి, నాగినేని నాగ సాయి, బండి శ్రీకాంత్, రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. వరి కోతలు నవంబర్ నెలలో మొదలై డిసెంబర్ నెలలో పూర్తవుతాయి. రైతు సోదరులు అందరూ ప్రత్యామ్నాయ రబీ మరియు వేసంగి ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలని అధికారులు తెలియజేయడం జరిగింది. చెరువులు కాలువల కింద ఎప్పటికీ నీరు నిల్వ ఉండే భూముల్లో మరియు లోతట్టు ప్రాంతాలలో పంట మార్పిడికి అవకాశం లేనట్లయితే అట్టి పరిస్థితుల్లో స్వల్పకాలిక లేదా మధ్యకాలిక వరి రకాలు వేసుకో గలరని ఉదాహరణకు తెలంగాణ సోనా, వరంగల్ సాంబ, వరంగల్ సన్నాలు, జగిత్యాల సన్నాలు వంటివి వరి కోత అనంతరం దుబ్బ ఇసుక మరియు చల్కా నేలల్లో నీటి సౌకర్యం ఉండి ఆరు నుంచి ఎనిమిది నీటి తడులు ఇవ్వగలిగిన రైతులు వేరుశనగ పంటను వేసుకోగలరని మూడు నుంచి నాలుగు ఇవ్వగలిగిన రైతులు నువ్వులు ఆవాలు పెసర మినుము బొబ్బర్లు సజ్జలు జొన్న వేసుకో గలరు. వరి కోతలు పూర్తయిన తర్వాత వెంటనే నవంబర్ నెలలో నల్లరేగడి భూముల్లో కుసుమలు మరియు శెనగ వంటి పంటలు నీటి తడులు అవసరం లేకుండా సాగు చేసుకోవచ్చును. నీటి సౌకర్యం ఉన్న రైతులు పొద్దుతిరుగుడు నువ్వులు తదితర పంటలను నీటి తడులు తో పండించుకోవచ్చు. బావి లేదా బోరు నీటి ద్వారా వరి సాగు చేయు రైతులు సాధ్యమైనంత వరకు వరి పంటకు బదులుగా నేల రకాన్ని బట్టి మరియు నీటి లభ్యతను బట్టి ఆరుతడి పంటలను వేసుకోవాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల రైతు బంధు సమితి అధ్యక్షులు వేమూరి ప్రసాద్ ,ఆయా గ్రామాల సర్పంచులు మరియు ఆయా గ్రామ రైతు బంధు సమితి కోఆర్డినేటర్ లు పాల్గొనడం జరిగింది.

## అభివృద్ధికి నోచు కొని గట్ల గౌరవరం పంచాయతీ

ఎర్రుపాలెం,సెప్టెంబరు 24, ప్రజాపాలన ప్రతినిధి: ప్రజా పాలన ప్రతినిధి సెప్టెంబర్ 24వ తేదీ ఎర్రుపాలెం మండల కేంద్రం లో గల గట్ల గౌరవరం పంచాయతీ అభివృద్ధికి నోచు కోలేని పంచాయతీ గా మారింది. ముఖ్యంగా సత్యనారాయణ పురం నుంచి గట్ల గౌరవరం వరకు గల రహదారి ఎంత దారుణంగా తయారైందో,పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. సర్పంచ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మా గ్రామం ఆంధ్రా కి దగ్గర గా ఉండటం,మా గ్రామం చేసుకున్న తప్పు. ఎందుకంటే ఎంతో మంది అధికారులు మా గ్రామానికి వచ్చి చూశారు,కానీ ఇంతవరకు మాకు ఎలాంటి స్పందన లేదు. రోడ్డు కి ఇరువైపులా చెట్లు పెరిగి రోడ్డు మీదకు వచ్చాయి. అయితే మేము అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదు. ఎందుకంటే మా గ్రామం చివరిది కాబట్టి. మా గ్రామంలో సి సి రోడ్లు కూడా అసంపూర్తిగా ఉన్నాయి. గత ఏడాది మధిర ఎమ్మెల్యే భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో సి సి రోడ్డు నిర్మాణానికి నాలుగు లక్షల రూపాయలు సాంక్షన్ జరిగింది,తప్ప ఇప్పటికీ మా గ్రామానికి ఎటువంటి నిధులు కూడా రాలేదు. ఎంపీ కోటాలో లేవు, జిల్లా పరిషత్ నుంచి రాలేదు,మరి మా గ్రామాన్ని పట్టించుకునే నాథుడే కరువయ్యాడు.

## ఇంటి ఇంటికి తిరిగి కరోనా వ్యాక్సిన్ వేయిస్తున్న పంచాయతీ సెక్రెటరీ



ఎర్రుపాలెంసెప్టెంబరు 24, ప్రజాపాలన ప్రతినిధి: మండలంలోని రాజు పాలెం గ్రామంలో ఇంటింటికి తిరిగి కరోనా వ్యాక్సిన్ దగ్గరుండి వేపిస్తున్న పంచాయతీ సెక్రెటరీ శివ కుమార్. గ్రామంలో ప్రతి ఒక్కరు కరోనా వ్యాక్సిన్ వేయించుకోవాలని, వచ్చేటటువంటి సీజనల్ వ్యాధులకు దూరంగా ఉండాలని, పంచాయతీ సెక్రెటరీ శివ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సర్పంచ్ బూస్ పల్లి వెంకటరెడ్డి, ఏఎన్ఎం నాగమనీ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## ఇల్లూరు పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీపీ లలిత



వంధిరా, సెప్టెంబరు 24, ప్రజాపాలన ప్రతినిధి: వండల వరిధిలోని ఇలల్లారు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఎంపీపీ యం.లలిత ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సమయపాలన పై ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులతో చర్చించారు. ఉపాధ్యాయులు అందరూ తప్పనిసరిగా సమయపాలన పాటించాలని ఆలస్యంగా పాఠశాలకు వస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని సూచించారు. విద్యార్థులను మధ్యాహ్నం భోజనం పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొంతసేపు విద్యార్థులకు పాఠాలు బోధించారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి గ్రామ సర్పంచ్ కోట రామారావు పాల్గొన్నారు.

## ఏంఈవో-హెడ్మాస్టర్ల సస్పెండులను ఎత్తివేయాలి - టి.పి.టి.ఎఫ్ డిమాండ్...



బీరుపూర్, సెప్టెంబర్ 24 (ప్రజాపాలన ప్రతినిధి): కోరుట్ల మండలం ఏకిన్ పూర్ ప్రైమరీ స్కూల్లో విద్యా వాలంటీర్ల కోసం విద్యార్థుల తల్లిదండ్రుల నుండి డబ్బులు తీసుకున్నారన్న ఆరోపణలతో కోరుట్ల ఏంఈవో స్కూల్ హెడ్మాస్టర్ను మంగళవారం రోజున విద్యాశాఖ అధికారులను సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. సస్పెండుకు నిరసనగా టి.పి.టి.ఎఫ్ నిరసిస్తు కోరుట్ల ఎంఈవో నరేశం ఏకిన్ పూర్ ప్రైమరీ హెచ్.ఎం. రాజగంగారాం సస్పెన్షన్లను తక్షణమే ఎత్తివేయాలని బీరుపూర్ టి.పి.టి.ఎఫ్ మండల్ కన్వీనర్ చిర్నేని రాజిరెడ్డి కడారి ప్రకాష్ భిమారాజం స్వాతి శ్రీనివాస్ తదితరులు డిమాండ్ చేశారు.

# చెల్లెలి పాత్రలపై .. మక్కువ చూపిస్తున్న మహానటి..!



'నేను శైలజ' సినిమాతో టాలీవుడ్ లో అడుగుపెట్టిన మలయాళ ముద్దుగుమ్మ కీర్తి సురేష్.. ఫస్ట్ సినిమాతో సూపర్ సక్సెస్ అందుకుంది. ఆ తర్వాత వచ్చిన 'మహానటి' సినిమాతో జాతీయ ఉత్తమ నటి అవార్డ్ అందుకొని దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకుంది. ప్రస్తుతం తెలుగు తమిళ మలయాళ చిత్రాలతో బిజీగా ఉన్న కీర్తి.. దక్షిణాది అగ్ర కథానాయికలలో ఒకరిగా వెలుగొందుతోంది. ఓవైపు హీరోయిన్ గా చేస్తూనే మరోవైపు పాత్ర నచ్చితే హీరో చెల్లెలిగా కనిపించడానికి కూడా వెనుకాడటం లేదు. కీర్తి సురేష్ చేతిలో ప్రస్తుతం అర డజను ప్రాజెక్ట్స్ ఉన్నాయి. అందులో మూడు చిత్రాల్లో హీరో చెల్లెలి పాత్రలే అవడం గమనార్హం. సూపర్ స్టార్ రజినీకాంత్ – మాస్ డైరెక్టర్ శివ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న "అన్నాత్తే" చిత్రంలో కీర్తి నటిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో రజినీ కి సోదరిగా మహానటి కనిపించనుంది. అది కూడా స్టెప్ సిస్టర్ పాత్ర అని తెలుస్తోంది. నయనతార హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమా దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. మెగాస్టార్ చిరంజీవి – దర్శకుడు మెహర్ రమేష్ కాంబోలో రూపొందుతున్న "భోళా శంకర్" సినిమాలో కీర్తి సురేష్ కీలక పాత్ర పోషిస్తోంది. ఇందులో చిరంజీవి చెల్లెలి పాత్రలో కీర్తి నటించనుందని మేకర్స్ ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు. రాఖీ పండుగ స్పెషల్ గా విడుదలైన చిరు – కీర్తి పోస్టర్ విశేష స్పందన తెచ్చుకుంది. ఇది తమిళ్ లో అజిత్ కుమార్ హీరోగా రూపొందిన బ్లాక్ బస్టర్ 'వేదాళం' చిత్రానికి అధికారిక తెలుగు రీమేక్. అక్కడ లక్ష్మీ మీనన్ చేసిన పాత్రలోనే ఇప్పుడు కీర్తి కనిపించనుంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ చిత్రాన్ని త్వరలోనే సెట్స్ మీదకు తీసుకెళ్లనున్నారు. ఇకపోతే తమిళ్ లో కీర్తి సురేష్ "సాని కాయిదమ్" అనే క్రైమ్ థ్రిల్లర్ సినిమాలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రముఖ తమిళ దర్శకుడు సెల్వ రాఘవన్ ఈ సినిమాతో నటుడిగా మారుతున్నాడు. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్ లో కీర్తి సురేశ్ – సెల్వరాఘవన్ ఇద్దరూ చేతిలో కత్తులు – తుపాకులు పట్టుకొని డీ గ్లామరైజ్డ్ లుక్ లో అందర్నీ ఆశ్చర్యపరిచారు. అయితే ఇందులో వీరిద్దరూ అన్నాచెల్లెలుగా కనిపించనున్నారని తెలుస్తోంది. అరుణ్ మాతేశ్వరన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని త్వరలో డైరెక్ట్ ఓటీటీ విధానంలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇలా మహానటి కీర్తి సురేష్ మూడు క్రేజీ ప్రాజెక్ట్స్ లో హీరోయిన్ గా కాకుండా చెల్లెలి పాత్రల్లో నటిస్తోంది. అయితే ఈ సినిమాల్లో తన పాత్రకు చాలా ఎక్కువ ప్రాధాన్యత వుండటం వల్లనే కీర్తి అలాంటి క్యారక్టర్స్ చేయడానికి అంగీకరించినట్లు తెలుస్తోంది. ఏదేమైనా స్టార్ హీరోయిన్ గా కెరీర్ ఫుల్ ఫార్మ్ లో ఉన్నప్పుడు అమ్మడు అలాంటి పాత్రలు చేయడం సాహసమనే చెప్పాలి. కాకపోతే ఈ బ్యూటీకి హీరోయిన్ గా చేస్తే వచ్చే రెమ్యూనరేషన్ నే సిస్టర్ గా నటిస్తున్నందుకు ఇస్తున్నారని సమాచారం. ఇదిలా వుండగా కీర్తి ప్రస్తుతం సూపర్ స్టార్ మహేష్ బాబు సరసన 'సర్కారు వారి పాట' సినిమాలో హీరోయిన్ గా నటిస్తోంది. ఇటీవల విడుదలైన టీజర్ లో కళావతి గా కనిపించి ఆకట్టుకుంది. 2022 సంక్రాంతి కానుకగా ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అలానే అమ్మడు నటించిన లేడీ ఓరియెంటెడ్ మల్టీ లాంగ్వేజ్ మూవీ 'గుడ్ లక్ సఖి' రిలీజ్ కు రెడీగా ఉంది. ఇక మోహన్ లాల్ తో కలిసి చేసిన 'మరక్కార్ అరబికదలింటే సింహం' సినిమాని కేరళలో థియేటర్ల పరిస్థితి బాగున్నప్పుడు విడుదల చేయాలని చూస్తున్నారు. వీటితో పాటుగా కీర్తి సురేష్ 'వాశి' అనే మలయాళ సినిమా – వడివేల్ తో ఓ తమిళ్ ప్రాజెక్ట్ సైన్ చేశారని టాక్ వినిపిస్తోంది.

# 'భీమ్లా నాయక్' కోసం.. రానా అన్ని కోట్లు తీసుకుంటున్నాడా..?



హ్యాండ్సమ్ హంక్ రానా దగ్గుబాటి కెరీర్ ప్రారంభం నుంచి విభిన్నమైన పాత్రలను ఎంపిక చేసుకుంటూ ప్రేక్షకులను మెప్పిస్తున్నారు. ఈ క్రమంలో నెగిటివ్ రోల్స్ చేయడానికి కూడా రెడీ అవుతున్నారు. 'బాహుబలి' సినిమాలో ప్రతినాయకుడు భళ్లాల దేవగా నటించిన రానా.. దేశ వ్యాప్తంగా క్రేజ్ తెచ్చుకున్నాడు. 'హౌస్ ఫుల్ 4' చిత్రంలో కూడా నెగిటివ్ టచ్ ఉన్న పాత్రలో కనిపించి అలరించాడు. అప్పటి నుంచి రానా మళ్ళీ విలన్ క్యారక్టర్స్ జోలికి వెళ్ళలేదు. కానీ ఇప్పుడు 'భీమ్లా నాయక్' మూవీలో రానా చేస్తోంది నెగిటివ్ షేడ్స్ ఉన్న పాత్ర అని టాక్ నడుస్తోంది. మాలయాళంలో బ్లాక్ బస్టర్ హిట్ అయిన 'అయ్యప్పనుమ్ కొశీయుమ్' తెలుగు రీమేక్ లో పవన్ కళ్యాణ్ నటిస్తున్నాడని అనౌన్స్ చేసిన వెంటనే.. అందులో మరో పాత్ర ఎవరు చేయబోతున్నారని అందరూ ఆలోచించారు. ఎందుకంటే మాతృకలో ఇద్దరు హీరోలు ఉంటారు. ఇద్దరివీ పోటాపోటీగా సమాన ప్రాధాన్యత ఉన్న పాత్రలే. కానీ తెలుగులో పవన్ హీరో అనేసరికి మరో హీరోకి అంత ఇంపార్టన్స్ ఉండకపోవచ్చని సందేహాలు వ్యక్తం అయ్యాయి. ఈ నేపథ్యంలో రానా దగ్గుబాటి కూడా ఈ సినిమాలో నటిస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. అయితే ఇద్దరు హీరోలు కలిసి నటిస్తున్న మల్టీస్టారర్ చిత్రానికి 'భీమ్లా నాయక్' అని ఒక పాత్ర పేరుని టైటిల్ గా పెట్టి అందర్నీ ఆశ్చర్యపరిచారు. దీంతో పవన్ ఇమేజ్ ని దృష్టిలో పెట్టుకొని రచయిత త్రివిక్రమ్ శ్రీనివాస్ కథలో మార్పులు చేశారనే అనుమానాలు వ్యక్తం అయ్యాయి. పవన్ ఫస్ట్ గ్లిమ్స్ లో రానా ను బూతులు తిట్టించి.. రానా టీజర్ లో గబ్బర్ సింగ్ అంటూ పవన్ ని పొంగించడంతో అందరూ ఓ నిర్ధారణకు వచ్చేశారు. ఇందులో రానా నెగిటివ్ షేడ్స్ ఉన్న పాత్రనే పోషిస్తున్నారని ఫిక్స్ అయ్యారు. అయితే దగ్గుబాటి వారసుడు ఈ డానియల్ శేఖర్ పాత్ర చేయడానికి భారీ రెమ్యూనరేషన్ తీసుకుంటున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. 'భీమ్లా నాయక్' చిత్రానికి రానా 25 రోజుల కాల్ షీట్లను కేటాయించారట. దీనికి గానూ దాదాపు రూ.4 కోట్లు తీసుకుంటున్నట్లు టాక్. నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్ర కాబట్టే హీరో ఆ స్థాయిలో వసూలు చేస్తున్నాడని అంటున్నారు. 'బాహుబలి' సినిమాలో విలన్ గా మెప్పించిన రానా కంటే బెటర్ పర్సనాలిటీ.. పవన్ కళ్యాణ్ ను ఢీ కొట్టడానికి దొరకదని మేకర్స్ భావించి ఉండొచ్చు. అందుకే అన్ని కోట్లు ఇవ్వడానికి కూడా రెడీ అయ్యారు. మరి సాగర్ కె. చంద్ర తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి రానా ఏ మేరకు ప్లస్ అవుతాడో చూడాలి.

# నెక్స్ట్ లెవెల్లో "దూకుడు" పదేళ్ల సంబరాలు.!




సూపర్ స్టార్ మహేష్ బాబు కెరీర్ లో బెంచ్ మార్క్ బ్లాక్ బస్టర్ హిట్ చిత్రాల్లో "దూకుడు" కి ఒక ప్రత్యేక స్థానం ఉంటుంది అని చెప్పాలి. పోకిరి తర్వాత మహేష్ ని మాస్ లో ఇంకో లెవెల్లో నిలబెట్టిన సినిమా ఇది. దర్శకుడు శ్రీను వైట్ల దర్శకత్వంలో తెరకెక్కించిన ఈ చిత్రం నుంచే అప్పటికి యంగ్ హీరోయిన్ గా ఉన్న సమంతకి కూడా బ్రేక్ వచ్చింది. అన్ని రకాలుగా భారీ హిట్ అయ్యిన ఈ చిత్రం నిన్నటితో పదేళ్లు పూర్తి చేసుకోవడంతో మహేష్ అభిమానులు ఈసారి సంబరాలు వేరే లెవెల్లో ఉండాలని ప్లాన్ చేసుకున్నారు. మరి వాటికి ఏమాత్రం తగ్గకుండా దూకుడు సినిమాకి రెండు తెలుగు రాష్ట్రాల్లో నెక్స్ట్ లెవెల్ సంబరాలు జరిగాయి. సోషల్ మీడియాలో చూసినట్లయితే మళ్ళీ దూకుడు సినిమా ఓపెనింగ్ డే కి ఎలా ఉంటుందో అలా ఉన్నట్టు అనిపించక మానదు. అంతే కాకుండా ఈ స్పెషల్ షోస్ తో కూడా భారీ వసూళ్లు వచ్చినట్టే తెలుస్తుంది. ఇక ప్రస్తుతం అయితే మహేష్ "సర్కారు వారి పాట" షూట్ లో బిజీగా ఉన్నారు.

# భానుప్రియ గురించి చిరంజీవి అలా అన్నారట!



తెలుగు తెరపై నటన పరంగానే కాదు .. నాట్యం పరంగాను ఆకట్టుకున్న కథానాయికలలో భానుప్రియ ఒకరు. విశాలమైన కళ్లతో భానుప్రియ నవరసాలను ఆవిష్కరించిన తీరును ప్రేక్షకులు ఇప్పటికీ మరిచిపోలేదు. 'సితార' సినిమాతో భానుప్రియను దర్శకుడు వంశీ పరిచయం చేశారు. తెరపై ఆమెను చూసినవాళ్లు .. ఇంతటి ఆకర్షణీయమైన కళ్లను ఇంతవరకూ చూడలేదనే అనుకున్నారు. అయితే అంత త్వరగా ఆమె స్టార్ హీరోయిన్ అవుతుందని మాత్రం ఎవరూ ఊహించలేదు. భానుప్రియ కథానాయికగా కాలు పెట్టిన దగ్గర నుంచి ఆమె గట్టిపోటీని ఎదుర్కోవలసి వచ్చింది. విజయశాంతి .. రాధ .. సుహాసిని వంటి కథానాయికలు మంచి జోరుమీద ఉన్నారు. విజయశాంతి .. రాధ ఇద్దరూ కూడా గ్లామర్ పరంగాను .. డాన్సుల పరంగాను తిరుగులేని క్రేజ్ ను సంపాదించుకున్నారు. అలాంటి పరిస్థితుల్లో వాళ్ల ధాటిని తట్టుకుని భానుప్రియ నిలబడటానికి కారణం ఆమెకి క్లాసికల్ డాన్స్ లో మంచి ప్రవేశం ఉండటమనే చెప్పాలి. ఈ కారణంగానే ఆమె తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు లభించింది. అలాంటి భానుప్రియ గురించి తాజాగా పరుచూరి గోపాలకృష్ణ 'పరుచూరి పలుకులు' కార్యక్రమంలో మాట్లాడారు. "ఒకప్పుడు తెలుగు తెరపై శ్రీదేవి .. జయసుధ .. జయప్రద స్టార్ హీరోయిన్లుగా కొనసాగారు. ఆ తరువాత విజయశాంతి .. రాధ .. భానుప్రియ అదే తరహాలో ముందుకు సాగారు. భానుప్రియను నేను నాట్యమయూరి అంటాను. చిరంజీవిగారితో సమానంగా రాధ తప్ప మరెవరూ డాన్స్ చేయలేరని మొన్న ఎవరో అన్నారు. ఈ విషయంలో నా అభిప్రాయం వేరు. 'భానుప్రియ గారితో డాన్స్ చేసేటప్పుడు కొంచెం జాగ్రత్తగా ఉండాలి' అని చిరంజీవిగారే అంటూ ఉండేవారు. ఆమె మంచి డాన్సర్ అని ఆయన నమ్మేవారు. 'స్టేట్ రౌడీ' సినిమా చూస్తే ఈ విషయం మీకు అర్థమైపోతుంది. భానుప్రియ గారి శరీరంలోనే నాట్యం ఉందని నేను నమ్ముతూ ఉంటాను. ఆమెతో మేము చేసిన 'అనసూయమ్మగారి అల్లుడు' సినిమా గొప్పగా ఆడింది. ఆమెతో మా మొదటి సూపర్ హిట్ సినిమా ఇది. ఈ సినిమాలో ఆమె నటన .. డాన్స్ అద్భుతంగా ఉంటాయి. ఆ తరువాత 'ప్రెసిడెంటుగారి అబ్బాయి' సినిమాలో కూడా ఆమెనే అనుకున్నాము. కానీ ఆ పాత్రకి దగ్గరగా ఉన్న మరో పాత్రలో ఆమె ఆల్రెడీ చేస్తున్నందు వలన ఈ సినిమా చేయలేకపోయారు. 'స్వర్ణకమలం' సినిమాలో ఆమె ఎంత గొప్పగా నటించారో .. అంతే గొప్పగా నర్తించారు. అంత గొప్ప నటి దొరకడం తెలుగు ప్రేక్షకులు చేసుకున్న అదృష్టం" అని చెప్పుకొచ్చారు.




## ఫన్ ఎంటర్ టైనర్ "అనుభవించు రాజా" టీజర్ కి గుడ్ రెస్పాన్స్!

రాజ్ తరుణ్ హీరోగా శ్రీను గావిరెడ్డి దర్శకత్వం లో తెరకెక్కుతున్న తాజా చిత్రం అనుభవించు రాజా. %ా% చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ మరియు శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ఎల్ ఎల్ పి పతాకం పై నిర్మిస్తున్నారు. ఈ చిత్రం కి సంబంధించిన టీజర్ ను తాజాగా మెగా పవర్ స్టార్ రాంచరణ్ విడుదల చేయడం జరిగింది. ఈ టీజర్ కి సోషల్ మీడియాలో సూపర్ రెస్పాన్స్ వస్తోంది. ఇప్పటి వరకూ యూ ట్యూబ్ లో ఈ టీజర్ 1 మిలియన్ వ్యూస్ ను సొంతం చేసుకోవడం జరిగింది. సుప్రియ యార్లగడ్డ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి గోపి సుందర్ సంగీతం అందిస్తున్నారు. టీజర్ ఫన్ ఎంటర్ టైనర్ గా ఉండటం తో సినిమా ఎలా ఉంటుంది అనే దాని పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ చిత్రాన్ని వీలైన త్వరగా ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తుంది.






Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989